విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 215 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 26 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-

ANNIVERSARY CELEBRATIONS 7th ANNIVERSARY

DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

DOWNLOAD

www.viswamvoice.com/download

పెండింగ్ సీట్లపై కూటమిలో.. కొనసాగుతున్న గందరగోళం..

అమోమయంలో నాయకులు, కార్యకర్తలు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనా కూటమిలో పెండింగ్ సీట్లపై ఇంకా క్లారిటీ రావడం లేదు. దీంతో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన జగన్ ప్రచార పర్వానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు టీడీపీ, జనసేనలో అనిశ్చితి నెలకొంది. దాదాపు 5 అసెంబ్లీ స్థానాలు, 4 ఎంపీ స్థానాలకు గాను టీడీపీ తమ అభ్యర్థుల ఇంకా ప్రకటించ లేదు. అదేవిధంగా ఒక ఎంపీ, 3 అసెంబ్లీ సీట్లను జనసేన పెండింగ్‌లో పెట్టింది. అవనిగడ్డ, పాలకొండ, విశాఖ సౌత్ అభ్యర్థులపై జనసేనాని కసరత్తు చేస్తున్నారు. ఇక పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించిన సీట్లపైనా ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానం తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో ఆయా పార్టీ నేతలు, కార్యకర్తలు అభ్యర్థులను త్వరగా ప్రకటించాలంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ పెండింగ్ సీట్లను ప్రకటిస్తేనే.. బీజేపీ అసెంబ్లీ స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. విజయవాడ వెస్ట్ నియోజకవర్గంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. అయితే, ఆ సీటు కోసం జనసేన కీలక నేత పోతిన మహేష్ పట్టుబడుతున్నట్లుగా తెలుస్తోంది. కాగా, అదే స్థానాన్ని ఇప్పటికే బీజేపీకి కేటాయించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ స్థానం నుంచి బీజేపీ నేత సుజనా చౌదరి బరిలోకి

వివరాలు 2లో..

సేమ్ డేట్.. సేమ్ ప్లేస్.. ఒకే రోజు సీఎం జగన్, చంద్రబాబు ప్రచారం

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఏపీలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను దాదాపుగా పూర్తి చేసిన ప్రధాన పార్టీలు.. ఇక ప్రచారంపై ఫోకస్ పెట్టాయి. ఈ క్రమంలో ఎల్లుండి నుంచి సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రచారంలో దూసుకుపోయేందుకు సిద్ధమవుతున్నారు. షెడ్యూల్ విడుదల తరువాత ఇద్దరు ముఖ్యనేతలు ఒకే రోజు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తుండటంతో.. ఏపీలో రాజకీయం మరింత రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే సిద్ధం సభలతో ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన సీఎం జగన్.. ఎల్లుండి నుంచి మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్ర ప్రారంభించనున్నారు. ఈ యాత్ర కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమై ఉత్తరాంధ్ర వరకు కొనసాగుతుంది. 27న ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ దగ్గర నివాళులర్పించి బస్సు యాత్ర ప్రారంభించనున్నారు సీఎం జగన్. ఆ రోజు సాయంత్రం ప్రొద్దుటూరులో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. 28న నంద్యాల లేదా ఆళ్లగడ్డలో ప్రజలతో ముఖాముఖి కానున్న సీఎం జగన్.. సాయంత్రం నంద్యాలలో జరగనున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. 29న కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశిస్తుంది. ఆ రోజు సాయంత్రం ఎమ్మిగనూరులో నిర్వహించనున్న సభలో సీఎం జగన్ పాల్గొంటారు. ఇక ఈ నెల 27 నుంచే చంద్రబాబు కూడా ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నారు. 31 వరకు ఆయన పర్యటనలు కొనసాగుతాయి. రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు సాగేలా ప్రణాళిక రూపొందించారు. 27న పలమనేరు, నగరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు చంద్రబాబు. 28న రాప్తాడు, శింగనమల, కదిరి.. 29న శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలు.. 30న మైదుకూరు, ప్రొద్దుటూరు, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ప్రచారంలో చంద్రబాబు

వివరాలు 2లో..

జనసేన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ రిలీజ్..

పవన్ పోటీ ఆ స్థానం నుండే..!

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను జనసేన విడుదల చేసింది. టీడీపీ, బీజేపీలతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ సీట్లు దక్కగా.. అందులో 18 స్థానాలకు ఆదివారం అభ్యర్థుల పేర్లను అనౌన్స్ చేసింది. మిగిలిన మరో మూడు స్థానాలకు అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టింది. ఈ మూడు స్థానాల్లో పోటీ ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికను

వివరాలు 2లో..

మూడు పార్టీల.. అజెండా ఒక్కటే ..!

- టీడీపీ అధినేత చంద్రబాబు
- కుప్పంలో టీడీపీ సభ
- సైకిల్ స్పీడ్ పెంచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన చంద్రబాబు
- ఏపీలో అరాచక పాలన పోవాలన్నదే కూటమి లక్ష్యమని వెల్లడి

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పంలో ఇవాళ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సైకిల్ స్పీడ ్ పెంచాలని కార్యకర్తలకు

వివరాలు 2లో..

సినిమా వాళ్లకు రాజకీయాలెందుకు..?

పవన్ పై ముద్రగడ ఫైర్

పిఠాపురంలో పవన్ ఓడిపోవడం ఖాయమని వెల్లడి

చంద్రబాబు, పవన్ ల ఓటమికి కృషి చేస్తానని స్పష్టీకరణ

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఇటీవల వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ ముద్రగడ... జనసేనాని పవన్ కల్యాణ్ పై ధ్వజమెత్తారు. సినిమా వాళ్లకు రాజకీయాలెందుకు? అని ఎత్తిపొడిచారు. గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి కొద్దికాలంలోనే జెండా ఎత్తేశారని, పవన్ కల్యాణ్ కూడా అందుకు మినహాయింపు కాదని అన్నారు. సినిమా వాళ్లు రాజకీయాలకు పనికిరారని అభిప్రాయపడ్డారు. మా ఇంటికొస్తే ఏం తెస్తారు... మీ ఇంటికి వస్తే ఏమిస్తారు?... అన్న చందంగా సినిమా వాళ్ల వ్యవహారం అంతా ఇలాగే ఉంటుందని వ్యంగ్యం

వివరాలు 2లో..

పవన్ కల్యాణ్‌ను కలిసిన పిఠాపురం టీడీపీ ఇన్చార్జి వర్మ

మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చిన వర్మ

పవన్ కల్యాణ్ తో మర్యాదపూర్వక భేటీ

భేటీలో పాల్గొన్న టీడీపీ నేత సుజయ కృష్ణ రంగారావు

అమరావతి విశ్వం వాయిస్ న్యూస్ : జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోయిన పవన్ ఈసారి ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

వివరాలు 2లో..

సోషల్ మీడియాలో ఏవి పడితే అవి పోస్ట్ చేస్తే జైలుకే..

జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలు..

ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటువంటి అసాంఘిక శక్తులకు తావీయకుండా ముందు నుంచి ప్రణాళికా బద్ధంగా భద్రతా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే పట్టణ ప్రాంతాలతో పాటు చిన్న గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఓటు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా ద్వారా ఏటువంటి తప్పుడు సమాచారం రాకుండా ఉండేందుకు నిఘా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సోషల్ మీడియా ఫిర్యాదుల కోసం 9030004969 వాట్సాప్ నెంబర్ వున్న వాల్ పోస్టర్?ను రిలీజ్ చేశారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా తప్పుడు సమాచారం చేరవేస్తే వాల్ పోస్టర్?లో ఉన్న నెంబర్?కు సమాచారాన్ని అందజేయాలని పేర్కొన్నారు. అలా సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అంతేకాక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సోషల్ మీడియాలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి ఆయా మాధ్యమాల నిర్వాహకులకు అడ్మిన్?లకు తగిన సూచనలు, సలహాలు,

వివరాలు 2లో..

రాజమండ్రి ఎంపీగా బరిలోకి పురందేశ్వరి

సోము వీర్రాజుతో పాటు కూటమి నేతలు సహకరిస్తారా ?

అమరావతి విశ్వం వాయిస్ న్యూస్ : రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేస్తున్నారు. ఇదే టికెట్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా ఆశించారు. అయితే అధిష్టానం మాత్రం పురందేశ్వరి వైపే మొగ్గు చూపింది. తొలినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న సోము వీర్రాజును కాదని పురందేశ్వరికి టికెట్ ఏలా ఇస్తారని... సొంత పార్టీ నేతల నుంచే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. పురందేశ్వరి కోసం తమను బలి చేస్తారా ? అంటూ మరోవైపు టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బిజెపికి షాక్ తగిలింది. 19 అసెంబ్లీ స్థానాల్లో పొత్తులో బిజెపికి ఒక్క సీటు కూడా దక్కలేదు. టిడిపి 14 స్థానాల్లో పోటీ చేస్తుంటే... జనసేన ఐదు స్థానాల్లో పోటీ చేస్తోంది. పొత్తులో బిజెపికి రాజమండ్రి పార్లమెంట్ టికెట్ మాత్రమే దక్కింది. కాకినాడ సీటు జనసేనకు కేటాయిస్తే... అమలాపురం ఎంపీ టిక్కెట్ టిడిపి తీసుకుంది.

టీడీపీ తరపున టికెట్ ఆశించిన బొడ్డు వెంకటరమణ చౌదరి

తెలుగుదేశం పార్టీ తరపున రాజమండ్రి పార్లమెంట్ సీటును బొడ్డు వెంకట రమణ చౌదరి ఆశించారు. పొత్తులతో భాగంగా బీజేపీకి వెళ్లిపోవడాన్ని ఆయన ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. జనసేన

వివరాలు 2లో..

శ్రీ చైతన్య మహాప్రభు ఆవిర్భావ మహోత్సవం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక: స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో శ్రీ చైతన్య మహాప్రభు 537 వ ఆవిర్భావ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీల భక్తి వైభవ్ పూరి గోస్వామి మహారాజ్ దివ్య ఆశీస్సులతో సోమవారం ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం హోలీ సందర్భంగా భోగిమంట వేశారు. భక్తి కంకణ వన మహారాజ్ ప్రవచనం చేశారు. పంచామృత ఫల పుష్పాలతో స్వామి వారికి విశేష మహాభిషేకం జరిగాయి. 108పిండివంటలతో మహారాజభోగం నిర్వహించారు. హారతి ఇచ్చారు. శ్రీకృష్ణ చైతన్య మిషన్ డిప్యూటీ సెక్రటరీ అండ్ టెంపుల్ ఇన్చార్జి శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి పర్యవేక్షించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మూర్తిభవించిన మానవత్వం
రూ. 3 లక్షల వ్యయంతో దివ్యాంగుడికి ఇల్లు నిర్మించిన తలాటం హరీష్

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: మూర్తీభవించిన మానవత్వం హరీష్ స్పోర్ట్స్ అధినేత హరీష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలాటం హరీష్ మరొక్కసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కాకినాడ సూర్యారావుపేట మాదిరెడ్డి వారి వీధిలో నివసిస్తున్న మట్ట రాంబాబు అనే ఒక దివ్యంగుడు ఇల్లు కట్టుకోలేని పరిస్థితుల్లో రెక్క ఆడితేనే కానీ డొక్కాడని దీనస్థితిలో ఉండగా హరీష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలాటం హరీష్ ని ఆర్థిక సహకారం కోరగా వెంటనే మానవత్వంతో స్పందించి ఇల్లు లేని ఆ కుటుంబానికి మూడు లక్షలు వ్యయంతో ఇంటిని నిర్మించి గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమానికి మట్టా రాంబాబు వారి సతీమణి ముఖ్య అతిథిగా తలాటం హరీష్ ని ఆహ్వానించారు. గృహప్రవేశం చేసిన సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తిగా నిలువ నీడలేని దివ్యాంగుడికి సహాయం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తనకు ఉన్న దానిలో ఎంతోకంత ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలని తాపత్రయం చిన్ననాటి నుండి అలవర్చుకున్నానని, నేటికీ నా మిత్రులు సహకారంతో తలాటం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నానని ఇది నాకు ఎంతో సంతృప్తి కరాన్ని ఇస్తుందని అన్నారు.

జనసేన టిడిపి భాజపా కూటమి అభ్యర్థులదే కోనసీమ విజయం

ఐ పోలవరం మండలం విశ్వ వాయిస్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులదే ఘన విజయయని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. కోనసీమ అభివృద్ధి తెలుగుదేశం సారధ్యంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. ఐ.పోలవరం మండలం గుత్తినవీధి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుకి మద్దతుగా ఆయన సోమవారం ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైసీపీ అరాచక పాలనతో ప్రజలంతా విసిగి పోయారని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో లేనిపోని చెత్త పన్నులు వేసి, సామాన్యుడిని అప్పులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు మారి, ప్రజలకు సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకే సాధ్యమని వివరించారు. ప్రజలంతా దీనిని గమనించి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రామచంద్రపురంలో వైసీపీ ఆత్మీయ సమావేశం

పిల్లి సూర్యప్రకాష్ గెలుపే లక్ష్యంగా
తోట త్రిమూర్తులు కార్యకర్తలు ఆత్మీయ సమావేశం
ముఖ్యధితులుగా చింత అనురాధ,రాపాక వరప్రసాద్,చిట్టిబాబు

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ (రామచంద్రపురం) వెంకటపాలెం సర్పంచ్ సతీష్ కుమారి అధ్యక్షతన బాబ్జి కళ్యాణ్ మండపంలో తోట త్రిమూర్తులు కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యధితిగా అమలాపురం ఎమ్ పి చింత అనురాధ,రాపాక వరప్రసాద్,చిట్టిబాబు మరియు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,వైసీపీ ఎమ్ ఎల్ సి తోట త్రిమూర్తులు, రామచంద్రపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్,తోట తనయుడు పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి సతీష్ కుమారి మాట్లాడుతూ రానున్న ఎన్నికలో అందరు కలిసి అత్యధిక మెజారిటీ తో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. రామచంద్రపురం మాజి ఎమ్ పి పి వినకోటి శ్రీనివాస్ మాట్లాడుతూ త్రిమూర్తులు ఆదేశాలు మేరకు పిల్లి సూర్యప్రకాష్ గెలుపుకి కృషి చేస్తామని అలానే మండపేటలో త్రిమూర్తులు గెలిచేలా ప్రచారంలో పాల్గొంటామని అన్నారు తదనంతరం తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటువంటి సందర్భం ఎక్కడ జరగలేదని తెలియజేస్తూ రామచంద్రపురం నియోజకవర్గంలో 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో బోస్ కి నాకు రాజకీయంగా పోరాడమే తప్ప వ్యక్తిగత గొడవలు ఏమి లేవన్నరు. ఈసందర్భంగా తోట మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లి సూర్యప్రకాష్ పేరును నేనే సీఎం జగన్ మోహన్ రెడ్డి దగ్గర ప్రస్థావించానని అన్నారు. అలానే ఈ ఎన్నికలులో రామచంద్రపురం నియోజకవర్గంలో వున్న అభిమానులు మరియు కార్యకర్తలు అందరూ ఎటువంటి విభేదాలు లేకుండా సూర్యప్రకాష్ గెలుపు కి కృషి చేయాలన్నారు. లానే టీడీపీకి నియోజకవర్గంలో జెండా కట్టే నాయకులు లేరని, కూటమిగా ఏర్పడి లేనిపోని విమర్శలు చేస్తున్నారని,ముఖ్యధితిగా పాలొగొన్న రాపాక వరప్రసాద్ మాట్లాడుతూ అమలాపురం పార్లమెంట్ సభ్యులుగా నాకు అవకాశం కల్పించిన సీఎం జగన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. అలానే జరగబోయే ఎన్నికలులో రామచంద్రపురం అసంబ్లీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ని అలానే ఎమ్ పి గా పోటీ చేస్తున్న నన్ను ఆకాండ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కార్యకర్తలను ఉదేశించి మాట్లాడుతూ ఎవరు కూడా ప్రలోబాలకు లొంగకూడదని,సోషల్ మీడియాలో వచ్చినవన్నీ నమ్మకూడదన్నారు. అనంతరం రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడారు. తోట తనయుడు పృథ్వి రాజ్ మాట్లాడుతూ అందరూ సూర్యప్రకాష్ గెలుపుకి సకరించాలన్నారు. ఈకార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి శ్రీధర్ నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పెండింగ్ సీట్లపై కూటమిలో కొనసాగుతున్న గందరగోళం..

(మొదటిపేజీ తరువాయి)

దిగుతున్నట్లుగా తెలుస్తోంది. ఇక మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి ఎవరనే అంశంపై సస్పెన్స్ వీడటం లేదు. ఇటీవల వైఎస్ఆర్‌సీపీ నుంచి జనసేనలో చేరిన బాలశౌరికి జనసేన పవన్ కల్యాణ్ ఎంపీ టికెట్‌పై క్లారిటీ ఇవ్వలేదు. అయితే, అదే స్థానం నుంచి జనసేన తరఫున అనూహ్యంగా వంగవీటి రాధా పేరు తెర పైకి వచ్చింది. మరోవైపు అవనిగడ్డ అసెంబ్లీ స్థానంలోనూ ఆయన పేరును పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా.. అభ్యర్థుల ఎంపికలో ఆయా పార్టీల అధినేతలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

సేమ్ డేట్.. సేమ్ ప్లేస్..
ఒకే రోజు సీఎం జగన్, చంద్రబాబు ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొననున్నారు. 31న కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో పర్యటిస్తారు. ఇక మార్చి 25, 26 సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్నారు చంద్రబాబు. సీఎం జగన్, చంద్రబాబు ఇద్దరూ రాయలసీమ నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టడం ఆసక్తిరేపుతోంది. సొంత జిల్లాల ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న ఇద్దరు నేతలు.. మార్చి 29న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒకేసారి పర్యటించనున్నారు.

జనసేన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ రిలీజ్..

(మొదటిపేజీ తరువాయి)

హోల్డ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. ఇక, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పోటీ చేయబోయే స్థానంపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. పిఠాపురం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తానని పవన్ ప్రకటించినప్పటికీ.. బీజేపీ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తానని చెప్పడంతో ఆయన పోటీపై సస్పెన్స్ నెలకొంది. ఈ క్రమంలో ఇవాళ విడుదల చేసిన జాబితాలో అధికారికంగా పవన్ పోటీ చేయబోయే స్థానాన్ని జనసేన ప్రకటించింది. పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగనున్నారని జనసేన వెల్లడించింది.

సినిమా వాళ్లకు రాజకీయాలెందుకు..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శించారు. పిఠాపురంలో పవన్ ఓడిపోవడం పక్కా అని ముద్రగడ స్పష్టం చేశారు. తనను చంద్రబాబు ఎంతో బాధపెట్టాడని, తనకు శత్రువు అయిన చంద్రబాబుతో పవన్ కలవడం తనకు నచ్చలేదని అన్నారు. ఎన్నికల్లో పవన్, చంద్రబాబుల ఓటమికి కృషి చేస్తానని చెప్పారు. నా శత్రువులతో చేతులు కలిపిన వ్యక్తి నీతులు చెబితే నేను వినాలా? అని మండిపడ్డారు. 21 సీట్లకు సర్దుబాటు చేసుకున్న పవన్ కు నేనెందుకు మద్దతు ఇవ్వాలి? అని ముద్రగడ ప్రశ్నించారు. ఆ పార్టీలో ఒక ఎమ్మెల్యే లేడు, ఒక ఎంపీ లేడు... అలాంటి పార్టీలోకి నేను వెళ్లాలా? అని వ్యాఖ్యానించారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన పిఠాపురం టీడీపీ ఇన్చార్జి వర్మ

(మొదటిపేజీ తరువాయి)

కాగా, ఇవాళ పవన్ ను పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పవన్, వర్మ భేటీ జరిగింది. ఈ మర్యాదపూర్వక సమావేశంలో టీడీపీ నేత సుజయ కృష్ణ రంగారావు కూడా పాల్గొన్నారు. వాస్తవానికి, పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ఎస్వీఎస్ఎన్ వర్మ భావించారు. కానీ, పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవర్గం జనసేనకు కేటాయించారు. ఇక్కడ్నించి బరిలో దిగుతున్నట్టు పవన్ ప్రకటించగా, వర్మ తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు నచ్చచెప్పడంతో వర్మ శాంతించారు. ఈ నేపథ్యంలో, పవన్ తో నేడు వర్మ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

సోషల్ మీడియాలో ఏవి పడితే అవి
పోస్ట్ చేస్తే జైలుకే..

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లోక్‌సభ, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సైతం జరగనున్నాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న క్రమంలో సోషల్ మీడియా పోస్టులపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏలూరు జిల్లాలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఈ నేపథ్యంలో ఎవరైనా సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అలాగే ట్రోలింగ్, ఆన్‌లైన్ వేధింపులు, తప్పుడు వార్తల ప్రచారాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా వుంటుందని, ఎక్కడైనా ఇలాంటివి జరిగితే ఆయా వాట్సప్, ఫేస్ బుక్ గ్రూప్స్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆ వివాదస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ ఏం చర్యలు తీసుకోకుంటే.. అడ్మిన్లపై పోలీసులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముంటుందని, ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పలు ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. 67 ఐటి యాక్ట్ ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లకు పాల్పడితే ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా రెండు విదస్తారని, ఐ.పీ.సీ సెక్షన్ 354 ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా ద్వారా గాని అదేపనిగా సంప్రదించడం, వెంట పడి దూషించడం, అవమానించడం, వేధించడం వంటివి తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా ఉంటుందని తెలిపారు. అదే విధంగా సోషల్ మీడియా ద్వారా రెండు వర్గాల మధ్య విభేదాలకు దారితీసే, విద్వేషాలు పెంచే సమాచారాన్ని వైరల్ చేస్తే వారి వివరాలను వాట్సాప్ నంబర్ 9030004969 ద్వారా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వరి వివరాలు గోప్యంగా ఉంటుతామన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తారని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిధిలోనే ఉంటారని ఆమె తెలిపారు. ఎవరైనా సరే ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి, ర్యాలీలకు, ప్రదర్శనలకు సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూపా రాణి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకటరాజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజమండ్రి ఎంపీగా
బరిలోకి పురందేశ్వరి

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఇప్పటికే రాజానగరం అసెంబ్లీ సీటును బొడ్డు త్యాగం చేశారు. ఎంపీ టికెట్ అయినా వస్తుందనుకుంటే... అదీ దక్కలేదు. పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచారని సన్నిహితుల వద్ద బొడ్డు వెంకట రమణ వాపోతున్నారు.

పురందేరేశ్వరికి సొంత పార్టీలోనే అసమ్మతి

పురందేరేశ్వరికి రాజమండ్రి టికెట్ కన్ఫామ్ కావడంతో సొంత పార్టీలోనే అసమ్మతి తప్పేలా లేదు. మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు వర్గం... పురందేశ్వరికి ఎంత వరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. టిడిపిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బిజెపికి టిక్కెట్ కేటాయింపుపై పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటరమణ చౌదరి, గన్ని కృష్ణ వంటి నేతలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో ఐదు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు, రెండు స్థానాల్లో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులను కలుపుకుని బిజెపి ఎలా ముందుకెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. సోము వీర్రాజుతోపాటు టీడీపీ తరపున టికెట్ ఆశించిన నేతలు పురందేశ్వరికి ఎలా సహకరిస్తారా ? లేదంటే వ్యతిరేకంగా పని చేస్తారా అన్నది ఉత్కంఠ రేపుతోంది.

రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో భారీగా కమ్మ ఓటర్లు

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు భారీగా ఉన్నారు. ముఖ్యమంత్రి రాజమండ్రి రూరల్ అసెంబ్లీలో మెజార్టీ ఓటర్లు వారే. అందుకే వ్యూహాత్మకంగా దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు బీజేపీ గెలిచింది. 1998లో గిరిజాల వెంకటస్వామి నాయుడు, 1999 పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్బీపీబీకే సత్యనారాయణ రావు విజయం సాధించారు. దీనికితోడు తెలుగుదేశం పార్టీకి రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్,కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి నియోజకవర్గాల్లో మంచిపట్టుంది. కూటమి పార్టీలకు ఓటింగ్ శాతం ఎక్కువ ఉండటంతో పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి వైసీపీ అభ్యర్థి భరత్ రామ్ విజయం సాధించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసులును పురందేశ్వరి ఢీ కొట్టబోతున్నారు.

వెంకన్న కల్యాణోత్సవాలు కు ముహూర్తపు రాట

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు వచ్చేనెల 15నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అదివారం ఆలయం వద్ద ముహూర్తపు రాట వేయడం జరిగింది. ఏప్రిల్ నెల 15వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలయ్యే కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 25న శ్రీ తెప్పోత్సవం వరకూ 12 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ చైర్పర్సన్ దూడల విరీతదేవి ఫణి తెలిపారు. పాలకవర్గం ఈ ఉత్సవాలను అత్యంత ప్రతీస్థాత్మకంగా తీసుకుని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో, ఈఓ డి. సాయిబాబు, ధర్మకర్తల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవ పూజలు.

కొత్తపేట ఆత్రేయపురం మార్చి 25. విశ్వం వాయిస్ న్యూస్.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవం సందర్భంగా ప్రధాన అర్చకుడు రఘు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకములు పూజలు నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనీ తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

శంఖవరంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు, డ్రాయింగ్, డిస్బర్స్మెంటు ఆఫీసర్ (డి.డి.ఓ) ఆర్.వి.వి.సత్యనారాయణ అదేశాల మేరకు ఆస్పత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ అధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని (వరల్డ్ టి.బి.డేను) సోమవారం ఉదయం నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణ కోసం తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, విధిగా పాటించాల్సిన నియమాలను గురించి ఆస్పత్రిలోని రోగులకు రాజీవ్ కుమార్ వివరించారు. నివారణా పద్ధతులను పాటించడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా అరికట్ట వచ్చునని వైద్యులు రాజీవ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సి.హెచ్.ఓ. మేరిమణి, పి.హెచ్.ఎన్. మేరి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎర్రబ్బాయి, టి.బి. సూపరవైజర్ రఘురాం, లాబ్ ఇంఛార్జి చిటమల రాజశేఖర్, ఫార్మసీ ఇంఛార్జి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ అబ్బాయి, స్టాఫ్ నర్స్ సత్యవతి, సిబ్బంది పడాల కనకారావు, శంఖవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా వ్రత పూజలు

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: మండలం పసలపూడి సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా సాయిబాబా వ్రతం నిర్వహించారు, 30వ వార్షికోత్సవ దినోత్సవం లో భాగంగా కొవ్వూరి రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రతానికి సుమారు 200 మంది మహిళలు ఈ పూజలో పాల్గొన్నారు. అర్చకులు ఆంజనేయులు, సూర్య ప్రకాష్ సమక్షంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ అనంతరం భక్తులు బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కర్రి దేవారెడ్డి కర్రి గంగిరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, తేతలి తలి గోవిందరెడ్డి కర్రి నారాయణరెడ్డి కర్రీ కృష్ణారెడ్డి పోతంశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు

బీసీలకు అండగా ఉండే మన ప్రజా ప్రభుత్వం ఏర్పడేలా

అందరూ కృషి చేయాలి జయహెూ

బీసీ సమావేశంలో పాల్గొన్న సత్యానందరావు

కొత్తపేట మార్చి 25. విశ్వం వాయిస్ న్యూస్.

కొత్తపేటలోని బండారు బులిసత్యం, చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో కొత్తపేట మండల 5వ.క్లస్టర్ల ఆధ్వర్యంలో జరిగిన జయహెూ బీసీ సమావేశంలో నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ టిడిపి,జనసేన,భాజపా ప్రభుత్వం ఏర్పడగానే బీసీలకు 50 సంవత్సరాలకే 4 వేల రూపాయల పెన్షన్ అమలుచేస్తామని అన్నారు. అలాగే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా వచ్చే అయిదేళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాకా రద్దు చేసిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తామని అన్నారు. చంద్రన్న భీమా 10 లక్షలతో పునరుద్ధరిస్తామని అలాగే పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంచుతామని తెలిపారు. బీసీ భవనాలు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. బీసీలకు అండగా ఉండే మన ప్రజా ప్రభుత్వం ఏర్పడేలా అందరూ కృషి చేయాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కే వి సత్యనారాయణ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, కోట వెంకటేశ్వరరావు, కాసా సాగర్, కేతా శ్రీను, వాసంశెట్టి రామకృష్ణ, పెచ్చెట్టి చిన్నారావు మరియు మండల బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మస్జిద్ బర్కర్ కసబ్

ఇఫ్తార్ విందు - ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎంపీ అభ్యర్థి డాక్టరు గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

రాజమండ్రి గంటలమ్మ గుడి దగ్గర గల మర్కజ్ మస్జిద్ నందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజమండ్రి అసెంబ్లీ అభ్యర్థి మార్గాని భరత్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అందరు దేశంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని, శాంతి, సోదర భావం తో మెలగాలని ఈ రంజాన్ నెల త్యాగలతో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులు అందరు భరత్ ను ఎమ్మెల్యే గా, గూడూరి శ్రీనివాస్ ను ఎంపీ గా గెలిచే విధంగా అల్లాహ్ తో దుఆ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం, మటన్ అసోసియేషన్ అధ్యక్షులు కరీముల్లా, సుభాని, సిద్దిక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ వాయిస్

ఆపరేషన్ గరుడ.. ఇంకా చాలా ఛేదించాలి!

విశాఖ తీరంలో ఆపరేషన్ గరుడ%శా%ఒళ్ళు గగు ర్పొడిచే ఒక వైపరీత్య వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. మిల్లి గ్రాములు..గ్రాములు పోయి కిలోలు%శా% అందునా ఏకంగా పాతిక వేల కిలోలు! జేబుల్లో%శా% చిన్నచిన్న సంచుల్లో, గోతాల్లో రవాణా చేసే స్థితి నుంచి ఏకంగా ఒ క భారీ కంటైనర్‌లో విదేశాల నుంచి దిగిన కొకైన్ పట్టుబడింది.

అందులో ఒక్కొక్కటి 25 కేజీల చొప్పున వెయ్యి బ్యాగులు ఉన్నాయి. అయితే అది అలా పట్టుబడకుండా నిగూఢంగా అక్రమ మార్గాల ద్వారా జనాన్ని చేరి ఉంటే%శా% కొన్ని దశాబ్దాల పాటు భావితరాల భవిష్యత్తు అంధకార బంధురమై ఉండేది. ఈ విషయంలో సీబీఐని మెచ్చుకోకుండా ఉండలేము. మాదకద్రవ్యాల సమస్య ఎంత తీవ్రస్థాయిలో ఉన్నదో, అది ఎంతటి పెనుభూతమై సమాజంలో వ్యాపించి ఉన్నదో కళ్లకు కట్టినట్టుగా చూపించిన ఘటన ఇది. కొకైన్ కంటైనర్ కాకినాడ జిల్లా యు.కొత్త పల్లిలో ఉన్న ఒక ఆక్వా ఎక్స్‌పోర్టు కంపెనీ చిరునామాకు వచ్చింది. అది ఎవరిదో కూపీలాగే పనిలో సీబీఐ అధికారులు ఉన్నారు. వారు చేయాల్సిన పనులను వారు చేస్తారు. దర్యాప్తులు, కేసులు, అరెస్టులు వగైరా జరుగుతాయి. కానీ అసలైన నేరస్తులు పట్టుబడతారా, వీటి దిగుమతులను పూర్తిగా ఆపుతారా, అంత సరుకు ఇక్కడ ఎన్ని రకాలుగా ఎన్నివిధాలుగా వినియోగదారులకు చేరుతున్నదో పోలీసులు తెలుసుకోగలు గుతారా%శా%ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే.

ఎందుకంటే మాద క ద్రవ్యాల విషయంలో వినియోగించేవారి పేర్లు వెల్లడి అయినట్టుగా వీటిని మార్కెట్ చేస్తున్నవారి పేర్లు వెల్లడి కాకపోవటం మనం గమనిస్తున్నాం.ఎన్నికల వేళ సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడటమే చూస్తుంటాం. కానీ ఇది అనుకో కుండా ఎదురైన అవాంఛనీయ ఘటన. ఇంతస్థాయిలో మాదక ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉన్నదా%శా% అన్న అంశమే పోలీసులనే కాదు, సమాజం లోని అన్ని వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. అటు అంతర్జాతీయ నేర సామ్రాజ్యం తెలుగునేలపైన ఇంతగా విస్తరించడం, ఇటు అంతస్థాయిలో నార్కోటెక్స్ మాద క ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉండటం%శా% ఈ రెండూ అత్యంత అవాంఛనీయమైన, ఆందోళనని కలిగించే అంశాలే. డ్రగ్ డిటెక్టివ్ కిట్‌తో పరిశీలించి నప్పుడు అదంతా కొకైన్ అని తేలింది. అయితే దీనిని దిగుమతి చేసుకున్నసంస్థ తాలూకూ ప్రతినిధి ఈ అంశం గురించి మాట్లాడుతూ%శా% తాము ఈ 'ఐటమ్' ని దిగుమతి చేసు కోవటం మొదటిసారని, ఇందులో ఉండే సమ్మేళనాలు తమకు తెలియదని చెప్పాడు.

తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల వాడకం, అది అందుబాటులోకి వస్తున్న మార్గాలపై తరచుగా వార్తలు వస్తున్నాయి. గంజాయిని వక్కపొడి ప్యాకెట్ల సైజులో నింపి కిరాణా దుకాణాల్లో, పాన్ డబ్బా దుకాణాల్లో గుట్టుగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. అంత దగ్గరగా ఇళ్లకు, కాలేజీలకు చేరువగా మాదకద్రవ్యాలు వచ్చే శాయి. కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు వీటిని కొనుగోలు చేసి వాడుతున్నారని తెలిసినప్పుడు ఆశ్చర్యపో యాము. తాజాగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు కూడా గంజాయి వాడకానికి అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. తెటలంగాణా లోని జగిత్యాలలో ఒక విద్యార్థిని వింత ప్రవర్తనకు షాక్ తిన్న పోలీసులు దర్యాప్తు జరపగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఒడిషా సరిహద్దు లలో, విశాఖ మన్యంలోనూ గంజాయి మొక్కల పెంపకం అడ్డూ అదుపు లేకుండా సాగుతోందన్న వార్తలు రోజూ వస్తు న్నాయి. విశాఖ, వరంగల్ మీదుగా గంజాయి రవా ణా నిరంతరం సాగుతోంది. గంజాయి ప్యాకెట్లను, బంగీలను పోలీసులు పట్టుకుంటున్నారు.

విదేశాల్లో ఉపయోగించే మాదక ద్రవ్యాలు ఖరీదైనవి. వాటిని కొనలేని వారు గంజాయికి బానిసలవుతున్నారు. గంజా యి మొక్కల పెంపకం, రవాణా అంతా వ్యవస్థీకృతంగా సాగుతోంది. ఇందులో పోలీసులు, అధికార యంత్రాం గం, రాజకీయ నాయ కుల పాత్ర ఉన్నట్టు తరచూ ఆరోప ణలు వసు్తన్నాయి. మాదక ద్రవ్యాలను వినియో గించే వారు సెటలబ్రిటీలు అయినప్పుడు మాత్రమే వీటి తాలూ కూ హడావుడి, ప్రజల్లో కుతూహలం కనబడుతు న్నాయి. అయితే ఇప్పుడు పట్టుబడిన డ్రగ్ పరిమా ణాన్ని చూస్తే%శా% ప్రతి ఇల్లు ఆందోళన చెందాల్సిన సంద ర్భం. అలాగే ప్రతి తల్లిదండ్రులు ఈ మహమ్మారి ఎక్కడి వరకు వచ్చేసిందోననే భయాన్ని, సందిగ్ధాన్ని తీర్చు కు ని, తమ పిల్లలు సురక్షితంగానే ఉన్నారని తెల్సుకుని ఊపిరి పీల్చుకోవాల్సిన పరిస్థితి. పోలీసులు మాత్రమే సీరియస్ గా తీసుకుని వారి విధులను నిర్వర్తించినంత మాత్రాన ఈ ఉపద్రవం తొలగుతుందని చెప్పలేము

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

రాష్ట్రాన్ని డ్రగ్ మాఫియా కేంద్రంగా మార్చేశారు..

పెచెట్టి విజయలక్ష్మి..

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :
ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మార్చేశారని అమలాపురం తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి కోడూరుపాడు లో సోమవారం జరిగిన మహిళల పత్రికా సమావేశంలో ఆరోపించారు. విశాఖపట్నంలో దొరికిన డ్రగ్స్ వైకాపా నాయకుడు కూనం పూర్ణచంద్రరావు కు చెందినవేనని ఆరోపించారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన ఆ మూలాలన్నీ జగన్మోహన్ రెడ్డి పాలన తీరు తెలియజేస్తున్నాయని రాష్ట్రంలో ఏ పల్లెటూరికి వెళ్లిన కిల్లికొట్టు లో కూడా గంజాయి, డ్రగ్స్ దొరుకుతున్నాయని, రాష్ట్రంలో ప్రభుత్వం విక్రయించే నాసిరకం మద్యం తాగడంతో రోజువారి కూలీలు ఇల్లు ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారని, యువత డ్రగ్స్ బానిసలుగా మారారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, వేగిరాజు ప్రవీన, గల్లా మేనకుమారి, పోతుల నాగలక్ష్మి , తోట శ్రీదేవి ,కాంద్రేగుల వాణి అచ్యుతం , కడలి దుర్గా వరలక్ష్మి, మామిడిశెట్టి గంగాదేవి, రాయుడు సత్యమని, దొమ్మేటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

12 వార్డు ఎన్నికల ప్రచారంలో అనుశ్రీ, ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:
రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ కోరారు. సోమవారం ఉదయం స్థానిక 12వ వార్డులో రాజమహేంద్రవరం సిటీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డులో అపార్ట్మెంట్లో నివసించే వారిని కలిసి గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం ఏవిధంగా ఆర్థికంగా సామాజికంగా వెనకబడిందో వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలో అగ్రమగామిగా నిలవాలంటే జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావలసిన అవసరాన్ని వివరించి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసును గెలిపించాలని కోరారు. అభివృద్ధి పేరుతో ప్రజల సొమ్మును ఇస్తారాజ్యంగా ఖర్చు చేస్తూ కమిషన్లు పోగేసుకుంటున్న వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పాలని, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూ అందుబాటులో ఉండే తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి వాసుని భారీ మెజారిటీతో గెలిపించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లంశెట్టి వీరబాబు, ఆల్టెక్ శ్రీను మరియు 12వ వార్డ్ టిడిపి సభ్యులు, జనసైనికులు పాల్గొన్నారు.

ముగ్గురు వ్యక్తులు అరెస్టు నేరస్తలం వద్ద ఉన్న 800 లీటర్లు బెల్లపు ఊటను నేరస్తుల నందు ధ్వశం చేసి 30 లీటర్స్ ఐడి స్వాధీనం.

కొత్తపేట మార్చి 25.విశ్వం వాయిస్ న్యూస్.
డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ యస్. శ్రీధర్ ఐపీఎస్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎస్.ఖాదర్ బాషా యొక్క ఆదేశాల మేరకు ప్రోహిబిష్నరి డిఎస్పి వి. విష్ణు స్వరూప్ యొక్క ఆధ్వర్యంలో రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.రాంకుమార్, కొత్తపేట పోలీసు స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ డి. జ్వాల కుమార్ యొక్క సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి. సుబ్రహమణ్య స్వామి కలిసి వారికి రాబడిన సమాచారం మేరకు కొత్తపేట మండలం కొత్తపేట రామారావుపేటలో విసృత దాడులు జరిపి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, నేరస్తలం వద్ద ఉన్న 800 లీటర్లు బెల్లపు ఊటను నేరస్తల%శీ% నందు ధ్వశం చేసి 30 లీటర్స్ ఐడి స్వాధీనం పర్చుకొని తదుపరి చర్య నిమిత్తం కొత్తపేట పోలీసు స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ యం. అశోక్ కి వశపరచడం జరిగినది అని ప్రోహిబిష్నరి డిఎస్పి వి. విష్ణు స్వరూప్ తెలియ చేసినారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు మరియు అంతర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో వాహన తనిఖీ లు చేస్తూ మత్తు పదార్థాలు గంజాయి, మధ్యము, నాటు సారా, ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్న డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తెలియజేశారు.

అభ్యర్థులు ఎన్నికల నియమా నిబంధనలు

తూచా పాటించండి- డిఎస్పి శ్రీనివాసులు

- పలు కేసుల్లో 265 మంది పై బైండోవర్ కేసులు.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కోరుకొండ పోలీస్ స్టేషన్లో త్వరలో జరగనున్న ఎన్నికల నూతన నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రౌడీ షీటర్లు, వివిధ హత్య కేసుల్లో ముద్దాయిలు, నాటు సారా తయారీ, గంజాయి రవాణా వంటి వివిధ కేసుల్లో నిందితులైన సుమారు 265 మందిపై బైండ్ ఓవర్ కేసులు పెట్టమన్నారు. వీరు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే లక్ష రూపాయలు జరిమానా విధించడంతో పాటు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సింగల్ విండో విధానంలో సువిధ యాప్ ద్వారా ప్రచారానికి సంబంధించిన ప్రచార వాహనాలు, లౌడ్ స్పీకర్, కర పత్రాల పంపిణీ, సభలు, సమావేశాలు, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం వంటి సుమారు 19 రకాల ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమనిబంధనలు ఉల్లంఘిస్తే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఎటువంటి అనుమతులైన రెండు రోజులు ముందుగా ఆన్లైన్లో పొందాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును యదేచ్ఛగా వినియోగించడానికి, సమస్య తృక ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఏఎస్ఎఫ్ బృందాలను రంగంలోకి దించామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం నూతన నియమ నిబంధనలను అనుసరించి నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగ మురళి, రాజానగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథం, కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ మొదటి జిల్లా సమావేశం

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ మొదటి జిల్లా మహాసభ రామచంద్రపురం చలికాని రామారావు బిల్డింగులో జరిగింది.నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.ఈసభకు మలక సుభాషిని అధ్యక్షత వహించగా రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కృష్ణవేణి,నూకల బలరాం మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని,ఆన్లైన్ యాప్ లు తగ్గించాలని,ఆశ వర్కర్లకి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 8వ తేదీన జరిగిన చర్చలు సందర్భంగా అంగీకరించిన మినిట్స్ జీవోలను అధికారులు ఇవ్వాలని, సెలవులు ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా ఆశాలకు వేతనాల పెంచుతూ మేనిఫెస్టోలో పెట్టాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.కొన్ని పి హెచ్ సిలో ఆశ వర్కర్స్ కి కనీసం ఆరోగ్యం బాగాకపోయినా సెలవులు ఇవ్వడం లేదని ఇది సరైన పద్ధతి కాదని,అలాగే ఉదయం నుండి సాయంకాలం వరకు విలేజ్ క్లినిక్ లో ఆశలను కూర్చోబెట్టడం కరెక్ట్ కాదని ఆశ వర్కర్స్ జాబ్ చార్ట్ ఇవ్వాలని నాణ్యమైన సెల్ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ జిల్లాలో అంగన్వాడీలతో దీటుగా ఆశ వర్కర్స్ కూడా తమ పోరాటాలను సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని దీనికి పూర్తిగా సిఐటియు సహకారం ఉంటుందని అన్నారు ఈసందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆశా వర్కర్స్ జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలుగా కె. కృష్ణవేణి,జిల్లా అధ్యక్షురాలుగా బి ఎస్తేరు రాణి,ప్రధాన కార్యదర్శిగా ఎం సుభాషిని, జిల్లా కోశాధికారిగా సీత ,15 మంది ఆఫీస్ బేరర్స్ తో 35 మంది కమిటీ ఎన్నిక జరిగింది ఈసమావేశంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ,ఈశ్వరి,రాజమండ్రి జిల్లా అధ్యక్షులు అన్నామని సంఘీభావం తెలియజేశారు. ఈసమావేశంలో కే సూర్యావతి, ఉమామహేశ్వరి బి ఈశ్వర్,డి వరలక్ష్మి,బి రాణి జి. సత్యవతి,జీ దుర్గ సుమాంజలి. విజయ,దేవి,జ్యోతి , సరోజ,బేబీ,భువనేశ్వరి, శ్యామల,పద్మ, పాల్గొన్నారు.

నరసన్న భక్తులకు ఐదు రోజులపాటు భారీ అన్న సమారాధన- ఈవో పాటి.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు రెడ్డిపంతులు సత్రంలో దాత విరియాల వెంకటరెడ్డి పంతులు ఆశయాల మేరకు ఐదు రోజులు పాటు భారీ అన్న సమారాధన నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి పాటి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం నరసన్న కళ్యాణ ఉత్సవాలు చివరిరోజు చక్రతీర్థం, అద్దపు సేవ తిలకించడానికి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులందరూ రెడ్డి పంతులు సత్రంలో సుమారు ఐదువేల మంది భక్తులకు అన్నప్రసాదాలు అందించమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసన్న కళ్యాణోత్సవం మొదటి రోజున రథోత్సవం, స్వామి వారి కల్యాణోత్సవం తిలకించడానికి భక్తులు భారీగా విచ్చేసారని ఆరోజున కూడా సుమారు ఐదువేల మంది భక్తులకు అన్నప్రసాదం అందించమన్నారు. ఈ ఏడాది సుమారు 20వేల మంది భక్తులు సత్రంలో అన్న ప్రసాదం స్వీకరించారన్నారు. పలువురు గ్రామస్తులు భక్తులకు అన్నప్రసాద వితరణలో పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు తన ఆధ్వర్యంలో జరగడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. దాత ఆశయాలు పూర్తిగా నెరవేరుతున్నాయన్నారు.

మాస్టర్ చిత్ర పటానికి ఘన నివాళులు

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :
గుబ్బల సత్యనారాయణ మూర్తి (మాస్టారు) ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు , పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్. అల్లవరం మండలం కోడూరుపాడు లో సోమవారం గుబ్బల సత్యనారాయణ మూర్తి (మాస్టారు) గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ,పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ సత్యనారాయణ మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి , పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయ వెంకటలక్ష్మి, దెందుకూరి సత్యనారాయణ రాజు, నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, మల్లుల పోలయ్య, వేగిరాజు వెంకటరాజు,బొర్రా ఈశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు, కాకిలేటి సూర్య ప్రకాశం, బండి గుప్తాపుసత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాళ్ళ సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు

అంబాజీపేట (విశ్వం వాయిస్ న్యూస్)
మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యాళ్ళ సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకలను తెదేపా నాయకులు , ఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఇంటి వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎంబీసీ సంచార జాతుల డైరెక్టర్ (గంగిరెద్దుల) యడ్లపల్లి తుక్కియ్య ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈకార్యక్రమంలోటీడీపీ నాయకులు పెట్టా కృష్ణ కిషోర్, బొట్టు బంగారం తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మండలంలో స్వచ్ఛందంగా 14 నాటు తుపాకులు అందజేత

అందరికీ నా వందనాలు సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు

జట్టంగి ఎస్ఐ మాట విని స్వచ్ఛందంగా ఆరు నాటు తుపాకులు పోలీస్ స్టేషన్ కు తెచ్చి ఇచ్చిన రైతులు

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్
రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్టేషన్ పరిధిలో గల ఒకుర్తి, వంచంగి గ్రామాలనుండి ఆరు నాటు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించినట్లు ఆదివారం రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. జెడ్డంగి పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ టి. రఘునాథన్ రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ నాటు తుపాకులు కాని, లైసెన్స్ లేని తుపాకులను స్వచ్ఛందంగా అప్పగించాలంటూ జిల్లా ఎస్పీ తుహిన్సిన్హా, రంపచోడవరం అడిషినల్ ఎస్పీ జగదీష్ అడహల్లి ఆదేశాలతో కోరడంపై స్వచ్ఛందంగా మండలంలో 14 నాటు తుపాకులను అప్పగించారని అన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా తుపాకులు ఉంటే స్వచ్ఛందంగా అప్పగించాలని లేని యెడల తుపాకులు ఉన్నట్లు రుజువైతే భారతీయ ఆయుదాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలను తీసుకుంటామన్నారు. జెడ్డంగి పోలీస్టేషన్ పరిధిలో 23 ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీలను నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐఐ టి. రఘునాథన్ రావు, హెడ్కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్లు సురేష్, ప్రసాదొడ్డి పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 26
మార్చి 2024
04
www.viswam voice.com

రామచంద్రపురం రానున్న జనసేన అధినేత ?

హిటెక్కబోతున్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా రాజకీయం ?
జనసేన,టీడీపీ కార్యకర్తలలో జోష్ పవన్ నింపబోతున్నడా?
విడతల వారిగా రెండు భారి బహిరంగ సభలలో పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నట్లు సమాచారం - నారా లోకేష్ తో రామచంద్రపురంలో బహిరంగ సభలకు ప్లానింగ్
అంచనాలుకు అందని విధంగా వాసంశెట్టి సుభాష్ రాజకీయ వ్యూహం
బోస్,త్రిమూర్తులు వర్గాన్ని దాటి సుభాష్ గెలుపుకి మార్గలేంటి ?

విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గంలో ఉమ్మడి జనసేన,టీడీపీ,బీజేపీ అభ్యర్థిగా వాసంశెట్టి సుభాష్ ని నియమించిన విషయం తెలిసినదే, అయితే నాన్ లోకల్ అయిన సుభాష్ కి నియోజకవర్గం ప్రజలు అవకాశాలు ఇస్తారా అనే అనుమానాలు ఉంటే,ఒక పక్క ఇంకా ఎప్పటి నుండో టికెట్ ఆశించి నిరాశ చెందిన నాయకులు మీడియా ముందు బహిరంగా ఇంకా ప్రయత్నం చేస్తూనే వున్నారు.అయితే ఇది ఇలా ఉండగా వాసంశెట్టి సుభాష్ నియోజకవర్గంలో దూకుడు పెంచారు. ఒకొక్కరిని కలుపుకొని ముందుకు వెళు న్నారు.టీడీపీ, జనసేన కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ కలిసినట్లు అనిపించకపోయినా సుభాష్ మాత్రం గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు.అస్సలు సుభాష్ రాజకీయ ఆలోచనలు ఏంటో అని అటు అధికార పార్టీతో పాటు నియోజకవర్గం ప్రజలు మరియు టీడీపీ, జనసేన ప్రముఖ నాయకులు ఆలోచనలో ఉన్నట్లున్నారు.

అయితే సుభాష్ కి నియోజకవర్గంలో వున్న అనుమానాలు అన్ని పొయ్యేలా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు పర్యాయలు రామచంద్రపురంలో భారి బహిరంగ సభలో పాల్గొంటానని,సుభాష్ కి అవకాశం ఇచ్చినట్టు సమాచారం.పవన్ కళ్యాణ్ రాకతో రామచంద్రపురంలో ఒక్కసారిగా రాజకీయ అలజడి సృష్టించే విధంగా ఉండబోతుందా అంటే అవుననే భావన ప్రజలలో ఉండేవుంటుంది.

ఒకవేళ రామచంద్రపురం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వస్తే మొదటి నుండి నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసిన పోలిశెట్టి చంద్రశేఖర్ మరియు టికెట్ ఆశిస్తున్న చిక్కాల దొరబాబు అలానే టీడీపీ రెసులో వివిధ నాయకులు అందరూ కలిసి పనిచేసే విధంగా పవన్ కళ్యాణ్ అదేశాలు జారిచేసే అవకాశాలు ఉండే వుంటాయి.అలా అయితే కాపు నాయకులుతో సహా అందరూ సుభాష్ గెలుపుకి కృషి చేయాలిసిన అవసరం కూడా ఉండేలా వుంది.

ఈ లెక్కని చూస్తే రామచంద్రపురం వైసీపీ పార్టీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ గెలుపు తథ్యం అని నిత్యం ప్రజలలో ఉంటున్న, ఇప్పటి వరుకు గట్టి పోటీ లేదు అనుకున్న తరుణంలో మరియు నియోజకవర్గంలో లోకల్ నాన్ లోకల్ అనే బేధం ఉండటంతో అంతా కలిసి వస్తుందని వైసీపీ వర్గం అనుకుంటున్న సమయంలో రామచంద్రపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాకతో రాజకీయం హిటెక్కుతుందంటారా,అలా అయితే ఊహకు అందని విధంగా నియోజకవర్గం రాజకీయం ఉంటుందని ప్రజాభిప్రాయం ఉండేలా వుంది.ఇది ఇలా ఉంటే తోట త్రిమూర్తులు రెండు రోజులలో ఆత్మీయ కలయిక సభ నిర్వహించడం జరుగుతుంది.అయితే ఇందులో తోట వర్గాన్ని మొత్తం బోస్ తనయుడు సూర్యప్రకాష్ కి మద్దతుగా నిలవాలని అందరూ కలిసి గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ కోరే అవకాశాలు వున్నాయి.

ఇందులో గతంలో బోస్ దగ్గరగా ఉండి త్రిమూర్తులు కి వ్యతిరేకముగా పనిచేసిన వాళ్ళు అందరూ కలిసి పనిచేస్తారా అనే అనుమానాలున్నాయి. అయితే ఇప్పటికే అలాంటి వారిని టీడీపీ లోకి సుభాష్ సమక్షంలో చేరిన వాళ్ళు వున్నారు,ఇంకా చాలామంది వెళ్లే అవకాశం వుండంటున్నారు.అలా అయితే ఇప్పటి వరుకు రామచంద్రపురంలో ఎన్నికలులో వైసీపీ విజయం దాదాపు ఖరారు అనుకుంటే లేదనే వాదన ఉండవచ్చును,గట్టి పొటి ఉంటుందని ప్రజాభిప్రాయం నియోజకవర్గంలో టాక్ వినబడేలా వుంది.

అయితే వాసంశెట్టి సుభాష్ రాజకీయం రహస్యం ఏంటో ఎవరికీ అంతుచిక్కని విధంగా వుంది.రామచంద్రపురంలో బోస్ వర్గాన్ని మరియు తోట వర్గాన్ని దాటుకుని గెలిచే వ్యూహాలు ఉన్నాయా,అందుకేనా ఎప్పటి నుండో వున్న జనసేన,టీడీపీ నాయకులను కాదని అమలాపురం నుండి నాన్ లోకల్ అయిన సుభాష్ కి అవకాశం ఇచ్చారా అనే వాదన నియోజకవర్గం ప్రజలలో గుసగుసలు వినబడుతున్నాయి.అయితే రామచంద్రపురంలో పవన్ కళ్యాణ్ వచ్చి వెళ్లిన తరువాత,నారా లోకేష్ కూడా సుభాష్ కి మద్దతుగా రామచంద్రపురం వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.ఇద్దరు రాకతో జనసేన,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులులో ఫుల్ జోష్ లో ఉంటారు అనేలా సంకేతలున్నాయి.అయితే ఉమ్మడి కూటమి నాయకులు అందరూ కలిస్తే వైసీపీ పార్టీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ కి గట్టి పోటీ ఇవ్వడంమే కాకుండా గెలుపోటములు విషయంలో సవాల్ విసిరే అవకాశాలున్నాయి.

ఇకపోతే ఒక్కసారిగా డాక్టర్ బి అంబేద్కర్ కొనసీమ జిల్లాలో రాజకీయం ఎలా ఉంటుందో,ఎన్నికలు పోరులో ఎవరు గెలుస్తారో, ప్రజలు మనసులో వున్న నాయకుడు ఎవరనేది తెలియాలి అంటే కొన్ని రోజులు ఉత్కంఠగా సాగె ఎన్నికలు రిజల్ట్ కోసం ఎదురు చూడాలి.

హోలీ అందరి జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి

- తరతమ భేదాలు లేకుండా అందర్నీ కలిపే పండుగ
- మర్వాడీల హోలీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్..

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

వసంత కాలంలో వచ్చే హోలీ పండుగకు పురాణ గాథలు ఎన్ని ఉన్నా, ప్రజలందరినీ సంఘటిత పరిచే బలీయమైన శక్తి ఈ హోలీ వేడుకకు ఉందని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమండ్రి నగరంలోని మెయిన్ రోడ్డు టౌన్ హాల్ లో వికాస్, నందు సంయుక్త ఆధ్వర్యంలో మర్వాడీలు నిర్వహించిన హోలీ వేడుకకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మర్వాడీల ఆటాపాటలలో ఎంపీ కూడా సందడి చేశారు.భక్తి పారవశ్యంతో మర్వాడీలు పాటలు పాడుతూ ఎంపీ భరత్ చుట్టూ నృత్యాలు చేశారు.ఎంపీ భరత్ దప్పు కొడుతూ వారికి మరింత ఉత్తేజాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ హోలీ పర్వదినాన్న వసంతానికి స్వాగతం పలుకుతూ రకరకాల రంగులు ఒకరిపై ఒకరు జల్లు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెూలికా దహన్, కామ దహనం అని అంటారన్నారు. పురాణాల ప్రకారం హిరణ్యక శిపుని సోదరి హెూలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటల్లో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడని చెప్పారు. భోగి మంటలు వేసినప్పుడు హోలిక ఈ మంటల్లో దహనమవుతుందన్నారు. విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకోవడంతో ఈ పండుగను రంగులు జల్లుకుంటూ ప్రజలు ఆనందంగా జరుపుకొంటారని వివరించారు. దుష్ట సంహారం జరిగితే ఎవరికైనా ఆనందమే అని, ఆ ఆనందంతో ప్రజలు నృత్యాలు చేస్తారు, భక్తితో పాటలు పాడతారు, రంగులు జల్లుకుంటారు..ఎవరికి తోచిన విధంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారని చెప్పారు. పురాణ గాథలు ఇలా ఉంటే..శాస్త్రీయ పరంగా చూసుకుంటే వసంత కాలంలో వాతావరణంలో సంభవించే మార్పుల కారణంగా మానవులలో వచ్చే ఆరోగ్య సమస్యలు తొలగించుకునేందుకు సహజమైన రంగుల పొడులను చల్లుకోవడం వల్ల ఔషధంగా పని చేస్తుందని చెబుతారన్నారు. కారణాలు, కథలు ఏమైనప్పటికీ మానవులలో అంతర్లీనంగా ఉన్న స్థాయి భేదాన్ని రూపు మాపడానికి హెూలీ వేడుక చక్కని వేదికగా ఉపయోగపడుతుందని ఎంపీ భరత్ తెలిపారు. మర్వాడీ మహిళలు ఎంపీ భరత్ నుదుటన విజయ తిలకం దిద్ది, హారతులిచ్చి దిగ్విజయీ భవ అంటూ ఆశీర్వదించారు. మిఠాయి తినిపించారు.

అంబరాన్ని అంటిన హెూలీ సంబరాలు

హెూరెత్తిన హెూలీ సంబరాలు..రంగుల పండుగలో చిన్నారులు నృత్యాలు

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

రాజ వొమ్మంగి మండలంలో పలు గ్రామాలలో చిన్నపిల్లలు విద్యార్థులు,చిన్నారులు హెూలీ సందర్భంగా సందడి చేశారు.హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి చిన్నారులు రంగులు జల్లుకుంటూ ఆనందాలతో రైన్ డాన్సులతో హెూరోత్తించారు.ఒకరికొకరు రంగులు పూసుకుని పాటలు పాడుతూ ఉత్సాహంగా డాన్స్ చేశారు.అందరికీ హెూలీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ హెూలీ సంబరాలలో గ్రామాలలో చిన్న పెద్ద అని తేడా లేకుండా హెూలీ సంబరాలలో పాల్గొన్నారు,వసంతకాలాన్ని ఆహ్వానిస్తూ..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా ప్రజలు హెూలీ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.ఈ ప్రకృతిలోని రంగులన్నీ జీవన తత్త్వాన్ని బోధిస్తాయి.ఆ రంగులతో చేసుకునే సంబరమే హెూలీ వేడుక..అందుకే హెూలీని ఆలయాలలో కూడా ఒక వేడుకగా...ఉత్సవంగా నిర్వహిస్తారన్నారు.హెూళీ పర్వదినం వెనుక చాలా పురాణ కథలు ఉన్నాయి.

బి జె పి జాతీయ నేత నల్లా పవన్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఉమ్మడి అభ్యర్థి ఆనందరావు

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ ని ఆయన నివాసంలో అమలాపురం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లో తన గెలుపు కి సహకరించాలని ఆయన కోరారు. నల్లా పవన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మాకు వారికి సాన్నిహిత్యం వుందని, నేను విద్యార్థి గా ఉండగా ఆయన లెక్చరర్ గా ఉండేవారని అన్నారు. ఆయన గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తానని, తన అభిమానులు,స్నేహితులతో మరియు పార్టీ నేతలు ద్వారా ఆనందరావు అత్యధిక మెజారిటీ తో గెలిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సొంబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి(దత్తుడు),మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు ,రంకిరెడ్డి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు - కాతేరు మధ్య రాకపోకల నిలిపివేత

- నాలుగులేన్ల గామన్ బ్రిడ్జి 52వ పిల్లర్ దెబ్బతిన్న బేరింగ్

కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:

విశాఖపట్నం–విజయవాడ మధ్య 16వ నంబర్ జాతీయ రహదారిపై కొవ్వూరు నుండి కాతేరు మధ్య గోదావరి నదిపై ఉన్న నాలుగో రోడ్డు వంతెన (గామన్ ఇండియా బ్రిడ్జి)కు బేరింగ్ సమస్య ఏర్పడింది. దీంతో ఈ నాలుగు లేన్ల వంతెనపై కొవ్వూరు – కాతేరు మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. కాతేరు కొవ్వూరు మార్గంలో మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. కొవ్వూరు – కాతేరు మధ్య ఉన్న వంతెనకు 52వ పిల్లర్ వద్ద ఉన్న బేరింగ్లో బాల్ దెబ్బ తిందని వంతెన నిర్వహణ సంస్థ గుర్తించింది. దీంతో ఆదివారం సాయంత్రం నుంచి ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సోమవారం ఉదయం నిపుణుల బృందం ఈ వంతెనను పరిశీలిస్తుందని గామన్ ఇం డియా టోల్ ప్లాజా మేనేజర్ రాజీవ్ యాదవ్ తెలిపారు. పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు సం ఘటన స్థలాన్ని సందర్శించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

అంబేద్కర్ సంక్షేమ హాస్టల్ లో కామ్రేడ్ భగత్ సింగ్ 93వర్ధంతి

విశ్వం వాయిస్ న్యూస్ :ఆసియా ఖండపు విప్లవ హీరో షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యాకాషాయకరణ కు వ్యతిరేకంగా పోరాడుదాం,పీ డీ ఎస్ యూ,పీ వై ఎల్ ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు.పీ డీ ఎస్ యూ,పీ వై ఎల్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో హసన్ బాద గ్రామంలో అంబేద్కర్ సంక్షేమ హాస్టల్ లో కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీ ఎస్ యూ ఉమ్మడి జిల్లా నాయకులు బి.సిద్దూ,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి వి.బీమ శంకర్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అమరుడు కామ్రేడ్ భగత్ సింగ్ చిన్న వయస్సులోనే పోరాటం చేసారని.భగత్ సింగ్ 1907లో పంజాబ్ లో లాయల్పూర్ జిల్లా బంగా లో దేశ భక్తుల కుటుంబం లో జన్మించారని.భగత్ సింగ్ జలియన్ వాలాబాగ్ సంఘటన చూసి చలించి పోయి బ్రిటిష్ వాడు దేశం నుండి తరిమికొట్టాలని కంకణం కట్టుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చిన క్రూర నల్ల చట్టాలు వ్యతిరేకంగా ఢిల్లీ అసెంబ్లీలో పొగ బాంబులు వేసిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ దేవ్ లను అత్యంత పాశవికంగా బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23 న ఉరితీశారు.కామ్రేడ్ భగత్ సింగ్ సోషలిజం కోసం, సమసమాజ స్థాపన కోసం, శ్రామిక రాజ్యం కోసం పోరాటం చేసారని అన్నారు.నేటికి భగత్ సింగ్ ఆశించిన సమాజం రాలేదని.కేంద్రంలో మోడీ సర్కార్ నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయికారణ,కార్పొరేటికరణ చేస్తుంది. పాఠ్యపుస్తకాలులో భగత్ సింగ్ జీవిత చరిత్ర సిలబస్ గా చేర్చాలని. సి.ఎ.ఎ,ఎన్.ఆర్.సి.,ఎన్.పిఆర్.లకు వ్యతిరేకంగా జామియా మిలియా ఇస్లామీయా యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వాళ్లపై మతోన్మాదులు దాడి చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ ఐ ఎఫ్ టీయూ నాయకులు చింతా రాజా రెడ్డి,పీ డీ ఎస్ యూ నాయకులు ఎం. సతీష్,పీ సందీప్,కె. బాలు,కె.జగన్,ఎల్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం..

- మోసగించిన బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన - కేంద్రం మెడలు వంచి హెూదా తెస్తానని మోసగించిన జగన్
- సిగ్గులేకుండా పోటీకి దిగుతున్న పురంధేశ్వరి.. - రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో తిరగనివ్వొద్దు

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యమని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ స్పష్టం చేసారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదాపై తొలి సంతకం చేస్తానన్న రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఆమె ప్రస్తావిస్తూ కాంగ్రెస్ తన హామీ నెరవేరుస్తుంద న్నారు. ప్రత్యేక హెూదాతో పాటు విభజన హామీలు కూడా కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. స్థానిక వై జంక్షన్ ఆనం రోటరీ హాలులో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రత్యేక హెూదా, విభజన హామీలను విస్మరించి ఆంధ్రప్రదేశ్ కి తీరని ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. గతంలో టిడిపి, ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం కూడా ఈ విషయంలో నోరు మెదపలేదని విమర్శించారు. , మెడలు వంచి హెూదా తెస్తానన్న జగన్ ఎందుకు తేలేదని పద్మశ్రీ నిలదీశారు. పాచిపోయిన లడ్డూలు అని విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆ విషయం మరిచిపోయి, తెలుగుదేశంతో పొత్తుకు మధ్యవర్తిత్వం వహించడం శోచనీయమన్నారు. బిజెపికి టిడిపి, జనసేన, వైసిపి తొత్తులుగా మారిపోయాయని ఆమె విమర్శించారు. ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ వల్లనే సాధ్యమన్నారు.

రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీలో కేంద్ర మంత్రిగా పనిచేసి, సోనియా గాంధీ చలవతో దేశవిదేశాల్లో జరిగిన సభల్లో ప్రాతినిధ్యం పొందిన పురందేశ్వరి ఆంధ్రప్రదేశ్ కి ద్రోహం చేసిన బిజెపిలో చేరి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా వ్యవహరిస్తూ, ఇప్పుడు ఏకంగా సిగ్గులేకుండా రాజమండ్రి పార్లమెంట్ నుంచి పోటీకి దిగుతున్నారని పద్మశ్రీ ధ్వజమెత్తారు. ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడం గురించి ఎందుకు నోరుమెదపలేదని ఆమె ప్రశ్నించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో ఎందుకు మాట్లాడలేదన్నారు. వీటికి సమాధానం చెప్పే వరకు రాజమండ్రి పార్లమెంట్ నియోజక వర్గంలో తిరగనివ్వొద్దని ప్రజలకు ఆమె పద్మశ్రీ నిచ్చారు. హెూదాతో పాటు పోలవరం ప్రాజెక్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరన్ నిలుపుదల, ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతి సాధన , యువతకు ఉపాధి, రాష్ట్రానికి పరిశ్రమల రాక వంటివన్నీ కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆమె స్పష్టం చేసారు. కాంగ్రెస్ కి మద్దతిచ్చి కేంద్రంలో ,ర్ రాష్ట్రంలో అధికారంలోకి తేవాలని ఆమె కోరారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయలు, రైతులకు గిట్టుబాటు ధర, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు బడ్జెట్ లో కేటాయింపులు, అంగన్ వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్ తదితర కార్మికులకు వేతనం పెంపు , యువతకు ఉపాధి, నిరుద్యోగులకు స్టైఫండ్ వంటి హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదాతో సహా అన్ని హామీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్ కే ఉందన్నారు. జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మార్టిన్ లూథర్, పార్టీ సీనియర్ నాయకుడు నలబాటి శ్యామ్, పిసిసి అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాసరావు, ముళ్ళా మాధవ్, బోడా వెంకట్, డా వైఎ వడయార్, కిషోర్ కుమార్ జైన్, మోతా శారద, ఇజ్జరౌతు విజయలక్ష్మి, కె పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు అంతిమ ఘడియలు

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం, కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ

కరప, విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్ వైసీపీ ఇదేళ్లుగా సాగించిన అసమర్థ, అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయని, అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. మండలపరిధిలోని నడకుదురు గ్రామంలో 8వ రోజుకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారికి గ్రామస్థుల నుంచి విశేష ఆదరణ లభించింది. మహిళలు హారతులు పట్టగా ప్రజలు పలు చోట్ల పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నానాజీ, అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు మీడియాతో మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ప్రజలను నిలువునా ముంచారని, ధరలు ఆకాశాన్నంటాయని, రైతులు, వారి ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ఎరువులు, పిచికారి మందులు, విద్యుత్ బిల్లులు షాక్ కొడుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, దోపిడీ గురించి చెప్పుకుంటూ పోతే ఎంత సమయం అయినా సరిపోదని, ప్రజలు తమ ఓటు ద్వారా ఈ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, కరప, రూరల్ మండలాల జనసేన పార్టీల అధ్యక్షులు బండారు మురళీ, కరెడ్ల గోవిందు, టీడీపీ కరప మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు టీడీపీ, జనసేన నాయకులు చీపురుపల్లి జయేంద్రబాబు, యాసలపు విష్ణు, పోతల గోవిందు, పిల్లి రాముడు, సిహెచ్ రాము, సింగంపల్లి చిన్న నాయుడు, కోటగిరి మహేంద్ర బాబు, యాసలపు కన్నబాబు, పంపన కన్నారావు, పులపకూర శుభ మహేష్, ఎలగా లొవరాజు, బొజ్జ భవాని సాంబశివరావు, చాట్రా ఇమ్మానుయేలు, మద్దూరి స్వామి, వై సుకుమార్, పలివెల గాయిత్రి, బిరదా భాస్కర్ తంబయ్య, యాసలపు దుర్గాప్రసాద్, సింగంపల్లి నాగేశ్వరరావు, అమ్మిరెడ్డి శివన్నారాయణ, మాధవ స్వామి, రెడ్డిపల్లి నారాయణరావు, తుమ్మలపల్లి మాచర్రావు, వీరంరెడ్డి ముత్యాలరావు, ముద్రగడ రమేష్, మెండు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- సీఎం జగన్ చొరవతో ఆలయాల అభివృద్ధి
- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కరప, విశ్వంవాయిస్ న్యూస్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను ఆలవర్చుకోవాలని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. మండలంలోని వాకాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామదేవతలైన ముసాలమ్మతల్లి, సోమాలమ్మతల్లి విగ్రహాల ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. నియోజకవర్గపరిధిలో సీఎం జగన్ టీటీడీ, దేవాదాయశాఖ నిధులు మంజూరు చేయడంతో 125 దేవాలయాలను అభివృద్ధిపరచడం జరిగిందన్నారు. వాకాడలో గ్రామస్తులంతా ఐకమత్యంతో విరాళాలు వేసుకుని అమ్మవార్ల గుడిని అందంగా తీర్చిదిద్దుకోవడం శుభపరిణామమన్నారు. అమ్మవార్ల విగ్రహాలను, ఆలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన శిల్పి శ్రీరాములును, స్థలదాత ముమ్మారెడ్డి కృష్ణమోహన్ చౌదరిలను ఆలయకమిటీ తరపున ఎమ్మెల్యే కన్నబాబు ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని రామాలయంవద్ద ప్రారంభించిన 5వ శ్రీరామసప్తాహాన్ని ఎమ్మెల్యే కన్నబాబు సందర్శించి, సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివార్లకు పూజలు చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, గ్రామసర్పంచ్ అడబాల సత్య, ప్రసాద్ ఎంపీటీసీ చక్రవల్లి ఫకీర్రావు, వైఎస్సార్సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు అడబాల బుచ్చిబాబు, మండలపార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ప్రవాసాంధ్రుడు పులి రామలింగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పలువురు వైఎస్ఆర్సిపి నేతలు ఉన్నారు.

శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య సిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్టోత్సవం

జ్యోతుల శ్రీనివాసు చేతుల మీదుగా దైవకార్యం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని ఆర్థికంగా వెనుకబడిన సామాజిక వర్గాల కాలనీలో శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య సిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, పిఠాపురం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చేతుల మీదుగా ఉదయం 09-54 గంటల శుభ ముహూర్తానికి విగ్రహ ప్రతిష్టోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ గణపతి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గాడ గ్రామ పెద్దగా, ముఖ్య అతిథిగా ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి జ్యోతుల శ్రీనివాసు హాజరు అయ్యారు. మహా గణపతి పూజ, మహా పూర్ణాహుతి, కుంభకళా ఆవాహన, కుంభ దర్శనం పూజల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య సిద్ధి గణపతి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం, పూజలు అనంతరం శ్రీశ్రీశ్రీ ఐశ్వర్య సిద్ధి గణపతిని శ్రీనివాస్ దర్శనం చేసుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ పెద్దలు కలసి జ్యోతుల శ్రీనివాసుకు శాలువాను కప్పి, పూల మాలాంకృతులను చేసి ఘనంగా పౌర సన్మానం చేసి, జ్ఞాపికను అందజేశారు. ఈ ఆధ్యాత్మిక దైవ చింతన కార్యక్రమంలో జనసేన నాయకులు కందా శ్రీనివాసు, కాపారపు వెంకటరమణ, మంతిన గణేష్, జ్యోతుల సీతారాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు అబ్బిరెడ్డి మల్లేశ్వరరావు, రాసంశెట్టి శ్రీను, సఖినాల వీరబాబు, గొల్లపల్లి నాగేశ్వరరావు, పిల్లి యాతిమాని, కొయ్యా చిన్న, ఉంగరాల నాగేశ్వరరావు, పడాల సురేష్, ఆకుల నాగేశ్వరరావు, బొమ్మిడి కాశి, పురోహితులు చెరుకూరి వీరబాబు, చెరుకూరు దత్తు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్మోహన్ రెడ్డితోనే ప్రజల సంక్షేమం

- శేషయ్యమెట్టలో వైఎస్ఆర్ సిపిలో భారీగా చేరికలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దిన పత్రిక:

మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి గంగాధరావు ఆధ్వర్యంలో వైసిపి మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి పర్యవేక్షణలో స్థానిక శేషయ్యమెట్టలో పెద్దఎత్తున యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వాసంశెట్టి ఆధ్వర్యంలో జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం ఎంపీ, వైసిపి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్రామ్, రుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు వారికి కండువాలు కప్పి సాదరంగా వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్గాని భరత్రామ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంతోనే పేదలకు మంచి జరుగుతుందని, జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఒక్క రాజమహేంద్రవరం నగరంలోనే 41 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని, ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయిన వెంటనే తాను ఆయన ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పేదలందరికి సొంతింటి కలను నిజం చేసేలా ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో డిబిటి ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేస్తున్నారని, ఇంటివద్దకే రేషన్ సరుకులు, పింఛన్లు అందిస్తున్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు మొదలవుతాయని, రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాల రద్దు వంటివన్నీ జరుగుతాయని విమర్శించారు. కోటిలింగాల ఘాట్ నుంచి మార్కండేయ ఘాట్ వరకు ఒకే స్నానఘట్టంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. రౌతు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం కష్టపడే నాయకుడు భరత్ అని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాసంశెట్టి మాట్లాడుతూ నగరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దిన ఘనత భరత్ రామ్‌కే దక్కుతుందన్నారు. చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు వచ్చి వెళ్లారని, కానీ భరత్ రామ్ మాత్రం సిఎం జగనన్న సహకారంతో అభివృద్ధి చేసి చూపించారని ప్రశంసించారు. టీడీపీ, జనసేన పార్టీల నుంచి రాము, బసవరాజు, విశాఖ ఆధ్వర్యంలో 34వ డివిజన్‌కు చెందిన సుమారు 100 మంది యువకులు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కడియాల శ్రీనివాసరావు, మల్లాది ఉదయ్ రాణా, కస్సే రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో ఆక్యుప్రెషర్ ట్రీట్మెంట్ క్యాంపు

- రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ అధ్వర్యంలో - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ఆదివారం ఉదయం స్థానిక కోరుకొండ రోడ్డు రాజా థియేటర్ పక్కన ఆక్యుప్రెషర్ ట్రీట్మెంట్ క్యాంపును రిలయన్స్ స్మార్ట్ పాయింట్ బిల్డింగ్ మొదటి అంతస్తులో ప్రముఖ న్యాయవాది,రోటరీ రివర్ సిటీచార్ట్ ప్రెసిడెంట్ రొటీరియన్ మద్దూరి శివ సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఐకాన్స్ అధ్యక్షుడు తీగెల రాజా మాట్లాడుతూ రోటరీ ఐకాన్స్ అనేకమైన ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పరుగులు పెడుతున్నది,అందులో భాగంగా ఈ ఆక్యుప్రెజర్ ట్రీట్మెంట్ క్యాంపు చేపట్టామని ,ఇది ఎంతో పురాతనమైన వైద్యము చైనా మొదలగు దేశాల్లో వేల సంవత్సరాల నుంచి ఈ వైద్యం ఉన్నది , దీని ద్వారా మన శరీరంలో ఉన్న అనేకమైన ఆరోగ్య సమస్యలకు పరిష్కరిచ్చుంటున్నారు.మన దేశంలో మన రాష్ట్రంలో అంతంత మాత్రము గానే దీనిని ఉపయోగిస్తున్నారని, రాజస్థాన్ రాష్ట్రం నుంచి ప్రముఖ వైద్య కళాశాలలో డిగ్రీలు పొంది అనుభవమును గడించి భారతదేశము నందు అనేకమైన క్యాంపులు నిర్వహిస్తూ అనేకమైన నొప్పులతో బాధపడుతున్న వారిని ఆ నొప్పుల నుండి విముక్తులను చేసిన రాజస్థాన్ డాక్టర్లు డాక్టర్ రేవంత్ చౌదరి, డా. తాన్ రాజ్ చౌదరి, బృందంను రాజమండ్రి కి తీసుకువచ్చి ఈ 6రోజుల క్యాంపును ఏర్పాటు చేసామన్నారు.కావున రాజమహేంద్రవరం మరియు పరిసర ప్రాంతాలలో గల ప్రజలు విచ్చేసి మీకు కలుగుతున్న నొప్పుల మరియు ఇతర బాధల నుండి విముక్తులవ్వాలన్నారు.

ఇది ఆరు రోజులు కోర్సుగా అందించబడును కేవలం ఒక వంద రూపాయలు మాత్రం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి ఆరు రోజులు ట్రీట్మెంట్ తీసుకుని దరిమిలా వారి ఇచ్చు సూచనల ప్రకారం మీరే ఇంటివద్ద కంటిన్యూ చేసుకొని, శాశ్వతంగా మీకు గల మోకాళ్ళ నొప్పులు వెన్నుముక నొప్పులు అరికాళ్ళ నొప్పులు మొదలగు అన్ని నోప్పులను తగ్గించుకోండి,ఈ స్పెషలిస్ట్ డాక్టర్ల రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఒక నెల వరకు రాజమండ్రి పరిసర ప్రాంతాలలో క్యాంపులు ఏర్పాటు చేయుచున్నారు, రెండో క్యాంపుగా తాడితోట షెల్తాన్ జంక్షన్ వద్ద గల హెచ్.పి పెట్రోల్ బంక్ వెనుక గల గూడూరు కాంప్లెక్స్ నందు ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి రెండో క్యాంపు ప్రారంభించబడును, అక్కడ కూడా ఆరు రోజులు వైద్యం అందించనున్నారు, ఈ ప్రాజెక్టు కు ప్రోగ్రాం చైర్మన్ గా రోటేరియన్ రవి ,మెటల్ ఫ్యాబ్రికెటర్స్ అధినేత టి.లక్ష్మీనారాయణ చేపట్టారు, ఈ కార్యక్రమంలో క్లబ్బు ఇన్కమింగ్ ప్రెసిడెంట్ రొటీరియన్ ఇమ్మని వెంకట్, సెక్రెటరీ అనుకుమార్,తదితర రోటరీ క్లబ్ ఐకాన్స్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాబలమే వైఎస్సార్ సీపీకి వెన్నుదన్ను

- సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు - ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజాబలం వెన్నుదన్నుగా నిలుస్తుందని, రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు నచ్చి మరోసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. వాకలపూడి నాయకులు నల్లా శ్రీను, గొల్లపల్లి కాశీ ఆధ్వర్యంలో వాకలపూడిలోని అమరావతి మినీ గూడ్స్ ఆటో యూనియన్ సభ్యులుపెంకే శ్రీనివాస్, గెద్దాడ సూరిబాబు, రాజేష్, ఏడిద నాగరాజు, పాలిక సుబ్రహ్మణ్యం, తోలుం రాంబాబు, కృష్ణ, సవరపు సత్యనారాయణ తదితరులు సుమారు 100 మంది సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కరప మండలం నుంచి జెడ్పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, వైస్ ఎంపీపీ ప్యాట్నీడి సత్య భీమేశ్వరరావు(భీమన్న), సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్ ఆధ్వర్యంలో కరప గ్రామంలోని మెరకవీధి, అగ్నికుల క్షత్రియ పేటల నుండి టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ముద్రగడ నానాజీ, నున్న వీరబాబు, రెడ్డి శివ, బొడ్డు పోసురాజు, లంకె వీరాబాబు, పట్టా తాతాజీ, బొచ్చె వీరవెంకట మణికంఠ తేజ, నక్కా అఖిల్, పేకేటి నవీన్, గుబ్బల తేజ, అప్పనపల్లి రాజు, నున్న చంటి, వాడ్రేవు ధర్మరాజు, కొల్లు రాజు, కర్రి సూరిబాబు, లంకే వీరబాబు, పట్టా లక్ష్మణరావు, మైలు నాగభూషణం తదితరులు 50 మందితో ఎమ్మెల్యే కన్నబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కురసాల సత్యనారాయణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆదివారం కాకినాడ 2వ డివిజనుకు చెందిన సుమారు 200 మంది టీడీపీ, జనసేన నుంచి కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ డివిజన్ ఇంచార్జ్ పాటి సూరిబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాకరపల్లి కృష్ణ, కందికట్ల అప్పారావు, ప్రసాద్, పిల్లి మణి, వాసంశెట్టి పవన్, త్రినాథబాబు, కందికట్ల శైలజ తదితరులు ఉన్నారు. అలాగే కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట గ్రామానికి చెందిన 30 మంది టీడీపీ, జనసేన నుంచి ఎమ్మెల్యే కన్నబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కురసాల సత్యనారాయణ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ గ్రామ సర్పంచ్ సురాడ రాజు ఆధ్వర్యంలో మూస కాంతం, ఉమ్మిడి జయమ్మ, లోవ, తిక్కాడ లక్ష్మి, రాసిపిల్లి నాగమణి, గంట నూకమ్మ, మేరుగు వెంకటలక్ష్మి, మూస పుష్ప తదితరులకు ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు కరప మండలం ఉప్పలంక గ్రామసర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు బొమ్మిడి నయోమి సతీష్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన సుమారు 30 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ వార్డు సభ్యులు గేదెల ధర్మారావు, గేదెల వెంకట కృష్ణ, శేరు వీరబాబు, తేలు వీరబాబు, కొప్పాడి లోకేష్ , ఆకుల నాని, శీలం వెంకటేష్, శీలం నూకరాజు, శేరు దాసు, చింతా ప్రసాద్, కొప్పాడి ధన కృష్ణ, గేదెల గోవిందు, గేదెల వర్మ ప్రసాద్ తదితరులకు ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ- ఏపీ ఆర్ చౌదరి

- దగ్గుపాటి, బత్తుల విజయానికి తోడ్పడండి - పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: దేశాన్ని అభివృద్ధి సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి పదంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి గతకంటే భారీ మెజార్టీతో విజయం సాధించి ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి పదవిని అధిరోహిస్తారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపిఆర్ చౌదరి అన్నారు. సోమవారం ఏపీఆర్ చౌదరి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి నియామకం పట్ల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శివాలయం, ద్వారక శిరిడి సాయినాధుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఆర్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి స్వర్గీయ నందమూరి తారకరామారావు కుమార్తెగా అందరికీ సుపరిచితురాలని గతంలో ఎంపీగా విజయం సాధించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి దేశాన్ని అన్ని రంగాల్లో బలోపితం చేస్తూ అన్ని వర్గాల ప్రజల మనలను పొందుతున్నారని, రానున్న ఎన్నికల్లో గతం కంటే మిన్నగా అత్యధిక మెజార్టీతో ముచ్చటగా మూడో సారి ప్రధానమంత్రి పదవి అధిరో హించడం ఖాయమన్నారు. అదేవిధంగా దేశంలో బిజెపి, రాష్ట్రంలో ఎన్ డిఏ కూటమి ప్రభుత్వాని పక్కాగా ఏర్పాటు చేసి డబల్ ఇంజన్ తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారన్నారు. రాజానగరం శాసనసభ్యులుగా బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరి విజయానికి ఒక్కరు సహకరించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. సాయినాథ్ ఆలయంలో ఏపీఆర్ చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి లకు ఆలయ అర్చకులు పూలమాలయ సాల్తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అడబాల గణపతి, పచారి నరసింహమూర్తి, బొమ్ముల సతీష్, బోయిడి దుర్గారావు, తగరంపూడి గణపతి, పెనకటి రాంబాబు, మద్దిపాటి రజిని,సిహెచ్ మోహిని తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీ కూడా అమలు కాకపోవడం శోచనియం

- ప్రజాసమస్యలే ప్రధాన ఎన్నికల ఎజెండాగా కావాలి
- యునైటెడ్ ఫోరమ్ ఫర్ డెమోక్రసీ డిమాండ్...

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

రానున్న ఎన్నికలలో ప్రజా సమస్యలే ప్రధాన ఎన్నికల ఎజెండాగా చేసేందుకు యు.ఎఫ్.డి కృషిచేస్తుందని ఫోరం రాష్ట్ర కన్వీనర్ ముహమ్మద్ జాహిద్ తెలిపారు. స్థానిక ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో వచ్చే ఎన్నికలకు సంబంధించిన ప్రజా మేనిఫెస్టోను కోకన్వీనర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోకన్వీనర్, హైకోర్ట్ అడ్వకేట్ పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రస్తుత ధోరణులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ప్రజాసమస్యలు పట్టకుండా అధికార కాంక్షతోనే రాజకీయ పక్షాలు పనిచేస్తున్నాయన్నారు. జాతీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసి విభజించాయని,ఈ పదేళ్ళలో ఒక్క విభజన హామీ కూడా అమలు కాకపోవడం. శోచనీయమని అన్నారు. గత దశాబ్దకాలంగా అనుసరించిన విధానాల వలన దేశం అస్తవ్యస్తమైందని, అన్ని రంగాలలో కార్పొరేటీకరణ జరిగిందని, దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపించిందని మండిపడ్డారు.ఈ తరుణంలో రాష్ట్రంలోని ఒక పార్టీ ప్రత్యక్షంగానూ,మరొకటి పరోక్షంగానూ కేంద్రంలోని భాజపాకు మద్దతు తెలపడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ఫోరం తరపున మేనిఫెస్టో రూపొందించామని రాజకీయ పార్టీలు దీనిలోని అంశాలను తమ పార్టీల మేనిఫెస్టోలలో చేర్చాలని పత్రికాముఖంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.పార్టీల మేనిఫెస్టోలో ఈ అంశాలను చేర్చడానికి అన్ని పార్టీల నాయకులను, పోటీలో ఉండే అభ్యర్థులను యు.ఎఫ్.డి గా కలిసి తమ డిమాండ్లను వారిముందు పెడతామని అన్నారు.

స్థానిక కోకన్వీనర్ అశోక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఉందని దీనిని వినియోగించుకుని ఓటరుగా పేరునమోదు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ జహంగీర్, స్థానిక కన్వీనర్ సలీమ్, సభ్యులు డి.బి సత్యనారాయణ, శ్రీనివాస్, అడ్వకేట్ గాంధీ రాష్ట్ర కోకన్వీనర్ అడ్వకేట్ మతీన్, అక్బర్ పాల్గొన్నారు.

ఘనంగా అగ్రవాల్ సమాజం సభ్యులతో హోలీ సంబరాలు

- అగ్రవాల్ సమాజం అధ్వర్యంలో నగరంలో ఆటపాటలతో హోలీ ఆనందం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

స్థానిక మోడల్ కాలనీలోని తరుణి ఎన్క్లేవ్ వద్ద హోలీ వేడుకలను అగ్రవాల్ సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తరుణి ఎన్క్లేవ్‌లో నివసిస్తున్న అగ్రవాల్ కుటుంబానికి చెందిన బంధువులు,స్నేహితులు ఒక్కచోటుకి చేరుకుని వేడుకగా హోలీ సంబరాలు జరిపారు. యువతీ, యువకులు, పెద్దలు, పిన్నలు తారతమ్యం లేకుండా రంగులు జల్లుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ వేడుకలకు రసాయనక రంగులు కాకుండా ఎటువంటి ప్రమాదం లేని ఆర్గానిక్ రంగులను, మంచినీటిని అగ్రవాల్ సమాజ్ తరపున ఏర్పాటు చేశారు. ఆటపాటలతో హోలీ వేడుకలను ఆనందమయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్రవాల్ సమాజ్ అధ్యక్షులు అశోక్ సింఘానియా మాట్లాడుతూ పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదుడు భక్తి ప్రపత్తికి సూచనగా హోలీ జరపుకుంటామన్నారు. శతృత్వాన్ని వదులుకొని అందరితో సంతోషంగా గడపాలన్నది హోలీ పండుగ విశేషమన్నారు. హిరణ్య కసుకుడు భక్త ప్రహ్లాదుడిని చంపించడానికి చేసిన ప్రయత్నాల నుండి విష్ణుమూర్తి ప్రహ్లాదుడుని కాపాడతాడని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అనందంగా రంగులు జల్లుకుని హోలీ ఆడుకుంటామన్నారు. గత 10ఏళ్ళగా అగ్రవాల్ సమాజ్ పక్షాన హోలీ వేడుకలు నిర్వహిస్తు వస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో వినియోగించే రంగుల వల్ల ఎటువంటి ప్రమాదం కలగకూడదని కేవలం ఆర్గానిక్ రంగులు, పువ్వులను మాత్రమే వినియోగిచండం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్కె కిషన్ సింఘానియా, అజయ్ అగ్రవాల్, పూరన్మల్ అగ్రవాల్, మనోజ్ అగ్రవాల్, సర్వన్ గుప్తా, పియూష్ అగ్రవాల్, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

కృష్ణ చైతన్య ఆశ్రమంలో అఖండ హరినామ సంకీర్తన

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

శ్రీల భక్తి వైభవ్ పూరి గోస్వామి మహారాజ్ వారి దివ్య ఆశీస్సులతో గోదావర

స్వామివారి ప్రథమ వార్షికోత్సవానికి తరలిరండి

- ఆలయ ధర్మకర్త పలుకూరి లక్ష్మి శ్రీనివాసు దంపతులు

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆలయ ధర్మకర్త పలుకూరి లక్ష్మీ శ్రీనివాస్ దంపతులు కోరారు. సోమవారం ఈ సందర్భంగా మీడియాకు తెలుపుతూ ఈనెల బుధవారం 27వ తేదీన పనసపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య నిర్వహిస్తున్నామని అన్నారు. బుధవారం ఉదయం వేకుబుజామనే స్వామివారికి విశేష పూజలుతో మాల సేవ అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని భక్తజనం ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

అభివృద్ధి సంక్షేమమే వైసీపీ లక్ష్యమన్న వరుపుల సుబ్బారావు



విశ్వంవాయిస్ న్యూస్: ఏలేశ్వరం మడలం యరవరం గ్రామంలో ప్రత్తిపాడు నియెజకవర్గ వైసీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు గడపగడపకు కార్యక్రమంచేపట్టారు. గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో స్థానిక బెల్లం మార్కెట్ %ూజ% కొలనిలో గడప గడపకుప్రచారం నిర్వహించారు. గ్రామంలో వరుపులకు హారతి నీరాజనాలు తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అభ్యర్థి వరుపుల సుబ్బారావు శాసన సభ్యుడు గా తనను కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ముద్రించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల వలన రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారన్నారు. ప్రతి ఇంటికి అవినీతి లేని పాలన అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో వుంటూ వారి కనీస అవసరాలు తీర్చే విధముగా నియెజకవర్గములో పనిచేస్తానని తెలుపుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఆఖడ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లు సూతి ప్రసాద్,గుమ్ములూరి వెంకటరమణ, సొసైటీ డైరెక్టర్లు ఓలేటి చంటిబాబు, దాసరి రమేష్,గల్లంపూడి గంగాధర్,నీరుకొండ అర్జున్, బుద్దా నానాజీ,గణేష్, బేసెట్టి స్వామి,పలువురు సర్పంచ్ లు వార్డుసభ్యులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు...

రాపాకని కలిసిన అల్లవరం వైస్సార్సీపీ నాయకులు :

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

ప్రస్తుత రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు , అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి రాపాక వర ప్రసాదరావు ని మలికిపురం కత్తిమండ రాపాక నివాసం వద్ద రాపాక వరప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.అల్లవరం వైఎస్ఆర్ సీపీ నాయకులు గోసంగి వెంకటేశ్వరరావు, శెట్టిబత్తుల వెంకటేశ్వరరావు, కొనుకు మునీశ్వరరావు, ఉప్పే సతీష్, కుంచే నాగరాజు, బొంతు రవి, కొనుకు వెంకటరమణ, విప్పర్తి రామకృష్ణ, పొలమూరి సత్యనారాయణ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

28న బోడిదొర పెద్ద కార్యాక్రమానికి తరలిరండి!

- జాతీయ అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు పిలుపు

కొయ్యూరు, విశ్వం వాయిస్ దినపత్రిక: ఇటీవల మరణించిన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు పితూరి సేనాని గాం గంటం దొర మనవడు బోడి దొర పెద్దకార్యం ఈనెల 28వ తేదీ గురువారం కొయ్యూరు మండలం నడింపాలెంలోని లంకలవీధిలో వారి స్వగృహ మందు నిర్వహిస్తున్నట్లు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి యువజన సంఘం నాయకులు, అన్ని రాజక్రీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అల్లూరి, గంటందొర, మల్లుదొర అభిమానులు అంతా హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బోడి దొర పెద్ద కార్యం ఏర్పాట్లను పరిశీలించడానికి పడాల వీరభద్రరావు శుక్రవారం లంకల వీధిలోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబీకులతో చర్చించారు.ఆ కార్యక్రమానికి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం తరపున పడాల వీరభద్రరావు బోడి దొర భారీ చిత్రపటం,రెండు బ్యానర్లు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శి అంబటి వరహాలరాజు, గంటందొర, మల్లుదొర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి కై పోరాడే మేడా శ్రీనివాస్‌కే నగర ప్రజలు ఓటుతో గెలిపించువాలి

- గంజాయి, బ్లేడు బ్యాచ్ లను పోషించే నేతలు రాజమండ్రి కి వద్దు.. - రాజమండ్రి యువత భవిష్యత్ మేడా తోనే సాధ్యం. రాజమండ్రిలో గంజాయి విక్రయాలను ఉపాధి మార్గాలుగా చూపిన నేతలు. - రాజమండ్రి నుండి వలసలు పోతున్న వారికి స్థానికంగా ఉపాధి అవకాశాలు చూపిస్తాం. - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పెండ్యాల కామరాజు భరోసా

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

రాజమండ్రి ప్రజలు మేడా శ్రీనివాస్ ను స్వచ్ఛందంగా గెలిపించి చారిత్రిక విజయాన్ని ఇవ్వటం ఖాయం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు ఆశాబావం వ్యక్తం చేసారు.

2014 నుండి 2024 వరకు రాజమండ్రి నియోజకవర్గంను చంద్రబాబు, జగన్ పార్టీల ప్రధాన నేతలు అసాంఘిక శక్తులుకు అడ్డాగ మార్చేశారని , వారి వారి రాజకీయ అవసరాలకు ఇంటర్ కాలేజీ విద్యార్థుల వద్దకు గంజాయి చేర్చి ఆ మత్తుకు బానిసలుగా మార్చేస్తున్నారని , రాజమండ్రి యువత మత్తుకు బానిసలుగా మారటానికి ఈ రెండు పార్టీల ప్రధాన నేతలే కారణం అని , ఈ మధ్య కాలములో ఇరు పార్టీల వారు పోటా పోటీగా యువతకు గంజాయి సరఫరా చేస్తు తల్లిదండ్రులకు హృదయ ఘోష కల్పిస్తున్నారని , వీరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం యువత భవిష్యత్ ను సర్వనాశనం చేస్తు వీరి రాజకీయ దాహం తీర్చుకుంటున్నారని , ప్రశాంతతకు నిలయం వంటి రాజమండ్రి లో గంజాయి విక్రయాలు , బ్లేడు బ్యాచ్ లంటు సామాన్యులను , వర్తకులను , రాత్రి వేళ ప్రయాణించే వాహన దారులను , మహిళలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని , కొంతమంది ని గుర్తించి పోలీస్ వారు కేసులు కడుతున్నా ఈ రెండు పార్టీల నేతల ఒత్తిడితో శాంతి భద్రతలకు న్యాయం చేయలేక పోతున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.

రాజమండ్రి అభివృద్ధి కోసం, ఉద్యోగ ఉపాధి మార్గాల కోసం నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించే మేడా శ్రీనివాస్ ను ఈ దఫా ఎన్నికల్లో గెలిపించి రాజమండ్రి ప్రతిష్టను , స్థానిక ఆత్మగౌరవాన్ని గెలిపించుకోవాలని మెజారిటీ రాజమండ్రి వాసులు ఈ దఫా నిర్ణయించుకున్నారని , గ్రాఫిక్స్, సోషల్ మీడియా ప్రచారాలతో గెలవాలనుకుంటున్న గంజాయి నేతలను ఇంటికి సాగనంపటం ఖాయం అని , 27 సంవత్సరాలనుండి నమ్మిన సిద్ధాంతం కోసం రాజమండ్రి కేంద్రంగా అనేక ప్రజా సమస్యలపై పోరాడుతు రాజమండ్రి గొప్పతనాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చాటిచేప్పు చున్న మేడా శ్రీనివాస్ ను గెలిపించుకోవటం రాజమండ్రి ప్రజల కర్తవ్యంగా భావిస్తున్నారని , ఎలాగైనా గెలవాలనే దుర్బుద్ధితో చంద్రబాబు, జగన్ పార్టీలు రాజమండ్రి ప్రజల శ్రమను , అభివృద్ధి ని దోచుకోవటానికి చెరో 100 కోట్లు ఖర్చు చేయటానికి రాజకీయ వ్యాపార కుయుక్తులను పన్నుతున్న వీరిని రాజమండ్రి ప్రజలు తిప్పి కొట్టడానికి సిద్ధంగా వున్నారని , రాజమండ్రి లో గల సామాన్య ప్రజలు, ఇంటి గృహిణిలు మేడా శ్రీనివాస్ ను గెలిపించుకోవటానికి సిద్ధంగా వున్నారని , రాజమండ్రి లో ఎంత ఖరీదైన వ్యాపార ప్రచారాలు సాగించినా , ఎన్ని కుయుక్తులు పన్నినా రాజమండ్రి గోదావరి ప్రాంత యువత వారి తల్లిదండ్రులు చంద్రబాబు, జగన్ పార్టీలకు మేడా ను గెలిపించి తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా వున్నారని ఆయన హెచ్చిరించారు.

ఎంతో మంచి భవిష్యత్ వున్న రాజమండ్రి యువతను చంద్రబాబు, జగన్ పార్టీల ప్రబుద్ధులు మాయమాటలతో వారికి గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని , చదువుకున్న నిరుద్యోగులకు గంజాయి అక్రమ రవాణా వ్యాపారన్ని,గంజాయి విక్రయాలను ఉపాధి మార్గాలుగా వారికి అలవాటు చేస్తున్నారని, అక్రమ సంపాదనకు అలవాటు పడేలా మారుస్తున్నారని , రాజమండ్రి నుండి ఒక చోటు అనే యువకుడు పాడైనా,మరో జాకీ పాడైనా మరి కొంతమంది యువత చెడుబాట పడుతున్నా అందుకు రాజమండ్రి లోగల చంద్రబాబు,జగన్ పార్టీల నుండి ప్రముఖులుగా చలామణి అవుతున్న వారే కారణం అని , రాజమండ్రి లో ఈ రెండు పార్టిల వారిలో ఎవరికీ ఓటు వేసినా నగర బిడ్డల భవిష్యత్ కు అన్యాయం చేసిన వారు అవుతారాని, రాజమండ్రి ని గంజాయి హబ్ గా మార్చటమే వీరి ప్రధాన లక్ష్యం అని , అందుకే కోట్లు ఖర్చు పెట్టి గెలిచి వందల కోట్లు సంపాదించాలి అనే రాజకీయ వ్యాపార కుట్రకు ఆజ్యులుగా బరిలో నిలిచారాని , మన నగర అభివృద్ధి కోసం, హక్కుల కోసం,ఆత్మగౌరవం కోసం మేడా శ్రీనివాస్ ను గెలిపించుకుంటామని , గంజాయితో మలినం కావాలి అనుకుంటున్న వారు మాత్రమే చంద్రబాబు, జగన్ పార్టి లకు ఓట్లు వేస్తారని ఆయన తెలిపారు.

రాజమండ్రి నుండి ఏ ఒక్కరు వలసలు పోకుండా స్థానికంగానే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ గల విజన్ ఉన్నోడు, దమ్మున్నోడు మేడా శ్రీనివాస్ మాత్రమే నని , రాజమండ్రి నగరం పైన, గోదావరి తీరం పైన, మన గోదావరి జలాల పవిత్రత పైన , మన రాజమండ్రి మట్టి వాసన పైన , మన రాజమండ్రి చారిత్రిక మూలాల పైన , త్యాగాలపైన, ధాత్రుత్వం పైన , ధీరుల పోరాట చరిత్ర పైన ఎంతో మక్కువ ఉన్నోడు మన మేడా శ్రీనివాస్ అని మన రాజమండ్రి వాసులు గుర్తించి మేడా ను గెలిపించాలని, మేడా కు చారిత్రిక విజయాన్ని ఇవ్వాలని , రాజకీయాన్ని ఎంతో పవిత్రంగా బావిస్తు ఓటు హక్కును కలుషితం కాకుండా చూడాలనుకునేవాడు మేడా శ్రీనివాస్ అని, ప్రజల పక్షాన , బాదితులకు అండగా నిలుస్తు అక్రమాలకు ఎదురు నిలిచే ధీరుడు మేడా శ్రీనివాస్ గుండెను గెలిపించి అలాంటి వేల గుండెలకు వెలుగు నివ్వాలని అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు రాజమండ్రి ప్రజలను కోరారు.సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు.సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి,ఎం డి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్,గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,బత్తెన శివన్నారాయణ,సుంకర వెంకట భాస్కర రంగారావు ,గొల్లపూడి సాగర్,వల్లి శ్రీనివాసరావు, ఖండవల్లి శ్రీనివాసరావు,లంక వీర వేంకట సత్యనారాయణ, వట్టి శ్రీనివాసరావు,మాసా అప్పాయమ్మ,నాగూరి అన్నపూర్ణ,మాసా సుభద్ర బసా సోనియా,శీరపు నాగేశ్వరి,మాసా రత్న కుమారి, మాసా రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

వై.ఆర్.సీ కాలువపై రాజారం రోడ్డును నిర్మించండి ...!

- ఎమ్మెల్యే అభ్యర్థి వరుపులకు గిరిజనుల విజ్ఞప్తి

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

రాజారం గ్రామం నుంచి ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు కాలువ వరకూ ఉన్న అంతర్గత రోడ్డును పునర్నించాలని గ్రామస్తులు ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వరుపుల సుబ్బారావుకు విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గౌరంపేట పంచాయతీ పరిధిలోని రాజారం గిరిజన గ్రామంలో ఆదివారం సాయంత్రం వరుపుల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శి డాక్టర్ యడ్ల సత్యనారాయణ నేతృత్వంలో వరుపుల ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇది మండల కేంద్రమైన శంఖవరం నుండి 10 కిలో మీటర్ల దూరం లోను, సమీప పట్టణమైన పిఠాపురం నుండి 31 కిలో మీటర్ల దూరంలోనూ ఉంది. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం ఈ గ్రామం 53 ఇళ్లతో, 185 జనాభాతో 532 హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో మగవారి సంఖ్య 86, ఆడవారి సంఖ్య 99. షెడ్యూల్డ్ తెగల జన సంఖ్య 180 గా ఉంది. అయితే ఈ గ్రామాన్ని కలిపే సరైన అంతర్గత రోడ్డు లేదు. ఈ గ్రామానికి పంచాయతీ కేంద్రం గౌరంపేట నుంచి మాసంపల్లి, జగన్నాధపురం గ్రామాల మీదుగా కిలో మీటరున్నర దూరంలో రాజారం ఉంది. అయితే ఈ దారిలో కిలో మీటరు దూరం తర్వాత సాగునీటి కాలువపై ఓ చిన్న వంతెన నిర్మించాల్సి ఉంది. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇక్కడ వంతెనను (కల్వర్టు) ను నిర్మించాలని కోరుతూ ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నిర్మించలేదు.

పర్వత సుబ్బారావు, పర్వత బాపనమ్మ, పర్వత శ్రీసత్యనారాయణ మూర్తి, పర్వత శ్రీపూర్ణ చంద్రప్రసాద్ వంటి ఐదు తరాల నేతలు ఎమ్మెల్యేలుగా ఈ నియోజకవర్గంలో ప్రజాస్వామ్య ప్రభువులుగా పరిపాలించి నప్పటికీ ఈ అమాయక గిరిజనులకు ఒక వంతెనను ప్రభుత్వ నిధులతో నిర్మించలేక పోయారు. అందుకు కారణాలు వారికే ఎరుక. ఈ సాగునీటి కాల్వలోకి దిగి నీటిని దాటి రాజారం వెళ్లాలంటే ప్రాణాపాయం గండం ఉంది గనుక ఈ దారిని విడచిపెట్టి గొంధికొత్తపల్లి గ్రామం నుంచి వైఆర్సీ కాలువ గట్టు మీదుగా ఆరు కిలోమీటర్ల దూరం నడచి రాజారం చేరుకుంటున్నారు. గట్టు జారి వైఆర్సీ కాలువలో పడితే ఇది ప్రాణాంతకమే అయినా కాస్త జాగ్రత్తగా నింపాదిగా పోతే ఆ ఇబ్బంది ఉండదని ఈ రోడ్డే ప్రధాన రోడ్డుగా రాజారం ప్రజలు ఆధార పడ్డారు. ఐతే ఇది కచ్చా మట్టి రోడ్డు. కనీసం ఆటోలు కూడా ప్రయాణించవు. వానా కాలంలో గోతులు, బురదమయం అవుతుంది. అందుకే ఈ కచ్చా రోడ్డును పక్కా రోడ్డుగా నిర్మించాలని తాజాగా వరుపులను కూడా గిరిజనులు కోరారు. ఇక రాజారం వచ్చి పోయేందుకు తమకు కూడా బాగుంటుందని ఈ వైఆర్సీ కాలువపై రాజారంనకు పక్కా రోడ్డును నిర్మించాలని గొంధికొత్తపల్లి వాసులు కూడా కోరుతూ ఉన్నారు. దీనికి వరుపుల సానుకూలంగా స్పందించారు. తాను 2004, 2014 లోను ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సేవలను అందించాను. 2014 లో డాక్టర్ యడ్ల సత్యనారాయణ సలహా మేరకు శంఖవరం – వేళంగి రోడ్డు ను పునర్నిర్మించమని మీ ప్రాంత ప్రజలు నన్ను కోరారు. నేను మీకు హామీ ఇచ్చాను. నిర్మించాను. అలాగే అప్పట్లో చాలా మందికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాలను మంజూరు చేసాను. అలాగే ఈ 2024 ఎన్నికల్లో మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే... నేను ఎమ్మెల్యేగా గెలిస్తే మీరడిగిన రోడ్డును తప్పకుండా నిర్మిస్తానని వరుపుల సుబ్బారావు రాజారం ఆదివాసీలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీలు వరుపుల సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి అందరినీ పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసీ సెల్ అధ్యక్షుడు ఈగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పర్సనల్ ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకలు

- జీవకారుణ్య సంఘంలో అల్పాహారం, బట్టలు, జ్యూస్ వితరణ - శ్రీకాంత్ ఔదార్యాన్ని కొనియాడిన అడపా శ్రీహరి, బర్రే కొండబాబు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

ఎంపీ మార్గాని భరత్ రాం పర్సనల్ ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకలు స్థానిక గౌతమీ జీవకారుణ్య సంఘంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర వైస్సార్సీపీ అధ్యక్షులు అడపా శ్రీహరి, పద్మినీ ప్రియ దంపతులు, జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రే కొండబాబు హాజరయ్యారు. కేక్ కట్ చేసి, జీవకారుణ్య సంఘంలో వృద్ధులకు, పిల్లలకు అల్పాహారం, ఫ్రూట్ జ్యూస్, స్త్రీలకు చీరలు,మగవారికి లుంగీలు, తువ్వాళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రాజా ఫ్రెండ్స్ సూర్య, విక్రమ్,చింటూ,నాని తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా అడపా శ్రీహరి మాట్లాడుతూ తనకు అత్యంత సన్నిహితుడు, మిత్రుడు శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకలు వృద్ధుల నడుమ చేసుకోవడం, వారికి వితరణ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఫొటోగ్రఫి ప్రేమికుడు, ప్రకృతి ప్రేమికుడు అయిన శ్రీకాంత్ తనకున్న మంచి మనసుని చాటుకుంటున్నాడని అన్నారు. సాధారణంగా తన వయస్సు వారితోనో, పిల్లలతోనే, కుటుంబ సభ్యులతోనే పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సహజమని, అయితే పేదలతో , సమాజంలో తనకు కానివారి మధ్య ఉంటున్న వృద్ధులను తనవారనుకుని వారి మధ్య జరుపుకోవడం శ్రీకాంత్ రాజా గొప్పతనమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాగే ఆనందంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, కాలం కల్సి రావాలని, ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే సేవా తత్పరుడైన బర్రే కొండబాబు ఈ జీవకారుణ్య సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత సేవా భావంతో నిర్వహణ చేస్తున్నారని శ్రీహరి ప్రశంసించారు.

బర్రే కొండబాబు మాట్లాడుతూ వేట్లపాలెం సుబ్బారావు చౌదరి రాజమండ్రి వచ్చి కారుణ్యానానంద స్వామిగా మారి, జీవకారుణ్య సంఘాన్ని స్థాపించారని, జోలెపట్టి దాదాపు 90ఎకరాల భూమి సమకూర్చారని అన్నారు. ఈ భూమి ఉన్నంతకాలం, కుష్టురోగులుగానీ , అనాథ పిల్లలు గానీ , వృద్ధులు గానీ ఇక్కడ ఆశ్రయం

పొందేలా ఉండాలని కోరుకున్నారని పేర్కొన్నారు. హింస వంటివి ఉండకూడదని వంటి 16అంశాలు ఇందులో పొందుపరిచారని తెలిపారు. అటువంటి జీవకారుణ్య సంఘంలో ఎంపీ మార్గాని భరత్ రాం పర్సనల్ ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ రాజా పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం, వృద్ధులకు వితరణ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఏటా జరుపుకోవాలని, జీవకారుణ్య సంఘానికి దాతగా రావాలని కొండబాబు ఆకాంక్షించారు. అలాగే శ్రీకాంత్ రాజా పుష్కర్ ఘాట్, గౌతమఘాట్ లలో అల్పాహారం వితరణ చేసారు.

మెయిన్ రోడ్డులో శ్రీషిరిడీసాయి మందిర 12వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాలు ఆరంభం

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

స్థానిక మెయిన్ రోడ్డు శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ ప్రాంగణం ఆనుకొని ఉన్న శ్రీ షిర్డి సాయి మందిరంలో ఐదురోజులపాటు జరిగే ద్వాదశ (12వ) వార్షిక కుంభాబిషేక మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అద్దంకి వేంకట ప్రభాకర శ్రీ రామచంద్రరావు నిర్వహణలో మైలవరపు నారాయణ బ్రహ్మత్వంలో దెందులూరి శ్యామ్ కుమార్అర్చకత్వంలో ఉదయం 6గం.ల నుండి విఘ్నేశ్వర పూజతో మొదలు పెట్టి,గోపూజ, దీక్షాధారణ,యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన,క్షేత్రపాలక, యోగిని, సర్వతోభద్ర మండల ఆరాధనలు, అఖండ వేద పారాయణ, సాయి సచ్చరిత్ర పారాయణ జపములు నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గొలపాలస్వామి సైతం దీక్ష తీసుకుని కార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం శ్రీ హరే శ్రీనివాస భజన మండలి వాకచర్ల భద్రమ్మ బృందంచే శ్రీమానుమాన్ చాలీసా పారాయణ జరిగింది.సాయంత్రం 4గంటల నుంచి 7గం.ల వరకు అగ్నిమధన హెూమాదులు, అనంతరం నీరాజన మంత్రపుష్పములు,చతుర్వేద స్వస్తి దర్బారుసేవ, మంగళహారతి,ప్రసాద వినియోగం జరిగాయి. రాత్రి 8గంటలకు సాయి సేవకులు పొక్కులూరి రామమూర్తి శ్రీ షిర్డీసాయి లీలలు గురించి ప్రవచనం చేసారు.అనంతరం మల్లాది నరసింహారావు శాస్త్రీయ గాత్రకచేరి అలరించింది. పలువురు భక్తులు,పాల్గొన్నారు.

వై ఎస్ అర్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు పై దిశానిర్దేశం

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

అమలాపురం రూరల్ ఇందుపల్లి ఎ కన్వెన్షన్ సెంటర్ లో అమలాపురం రూరల్ మండల స్థాయి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో పాల్గొని 27 వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాల పై కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేసిన అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్

అమలాపురం కిమ్స్ లో అత్యాధునిక పరికరాలతో గుండెకు చికిత్స...

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

కిమ్స్ లో అత్యాధునిక పరికరాలతో గుండెకు చికిత్స విజయ వంతంగా నిర్వహించినట్లు మెడికల్ డైరెక్టర్ డా.హరి కిరణ్ వర్మ తెలిపారు. అంబాజీపేట కు చెందిన 57 సంవత్సరాల రోగి తీవ్రమైన ఛాతీ నొప్పితో 18 వ తేదీన కిమ్స్ గుండె వైద్య విభాగ వైద్యులు డా.అభిషేక్ రవి వర్మ ని సంప్రదించారు. రోగికి అవసరమైన పరీక్షలు జరిపి గుండెలో రక్త నాళాలు పూడుకొని పోవడం వల్ల రక్త సరఫరా తగ్గి నొప్పి వస్తున్నట్లు గమనించారు. 22 వ తేదీన కిమ్స్ గుండె వైద్య నిపుణులు డా .అభిషేక్ రవి వర్మ , డా. గురు కిరణ్, డా.నాగ గణేష్ లతో కూడిన వైద్య బృందం రోగికి అత్యాధునిక ఓ.సి.టి. పరికరం సహాయంతో రక్త నాళాలలోకి కెమెరా ను పంపి, గుండె లోపలి రక్త నాళాల దృశ్యాలను తెరపై చూస్తూ స్టెంటు అమర్చి రక్తనాళాలలో రక్త సరఫరా పనితీరు మెరుగు పరచారని తెలిపారు. ఈ ఆధునిక పరికరం వలన బైపాస్ సర్జరీ చేయవలసిన అవసరం లేకుండా స్టెంట్ వేయడం సాధ్యమైందని, రోగి త్వరగా కోలుకోగలిగారని కార్డియాలిజిస్టు డా.అభిషేక్ రవి వర్మ తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకున్న రోగిని 25వ తేదీన ఆరోగ్యంగా ఇంటికి పంపుతున్నామని డా. అభిషేక్ రవి వర్మ తెలిపారు. అత్యాధునిక చికిత్స అమలాపురం కిమ్స్ లో అందుబాటులో ఉండడం తమ అదృష్టమని రోగి బంధువులు సంతోషించారు.

ఇటువంటి అత్యాధునిక పరికరాలతో గుండె చికిత్స చేసే విధానం కోనసీమలో తొలి సారిగా అందుబాటులోకి తీసుకొని వచ్చామని, స్థానిక ప్రజలందరూ ఈ ఆధునిక వైద్య విధానాల ప్రయోజనం పొంది ఆరోగ్యంగా ఉండాలని కిమ్స్ చైర్మన్ కె.వి.వి. చైతన్య రాజు , ఎం.డి. శ్రీ రవి కిరణ్ వర్మ , డీన్ డా.ఆనంద్ ఆచార్య మెడికల్ సూపరింటెండెంట్ డా. పి.సుబ్బా రావు కోరారు. విజయవంతంగా శస్త్ర చికిత్స చేసిన గుండె వైద్య బృందాన్ని అభినందించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ప్రభ...

ఏలేశ్వరం: మార్చి 25. విశ్వం వాయిస్ న్యూస్... ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి వరుపుల సత్యప్రభ ప్రచారంలో అందర్నీ కలుపుకుంటూ దూసుకుపోతున్నారు. మండలంలోని జె అన్నవరం గ్రామంలో ఆదివారంలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ప్రజలు సత్యప్రభ కు స్వాగతం పలకడానికి పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలతో ఎన్నికల కమిటీ నియమిస్తున్నామన్న రు.కార్యక్రమంలో గొల్లపల్లి బుజ్జి, బొరుసు శ్రీనివాస చక్రవర్తి, ఉమ్మిడి వెంకట్రావు, జ్యోతుల పెదబాబు తదితరుల

కూటమికి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడండి

కరప, విశ్వంవాయిస్ న్యూస్:
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమికి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన అభ్యర్థి పంతం నానాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలకేంద్రం కరప జనసేన కార్యాలయంలో స్థానిక గ్రామ సీనియర్ జనసేన నాయకులు యాళ్ళ వివి సత్యనారాయణ (పండు) అధ్వర్యంలో గ్రామంలోని సీతమ్మ పేట, పల్లపువీధిలకు చెందిన వాసంశెట్టి మహేశ్వరరావు, చిన్నారి శ్రీనివాస్ నాయకత్వంలో సుమారు 40 మంది వైసీపీని వీడి జనసేనలో చేరాయి. వీరందరికీ కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా నియోజకవర్గంలో జనసేనని గెలిపించాలని తెలిపారు. పార్టీలో చేరిన వారితో ఆయా వీధిల్లో ఉండే సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఏ గ్రామంలో చూసినా జనసేనకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అదే స్ఫూర్తితో అందరూ సమష్టిగా కృషి చేసి తనను గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వాసంశెట్టి మహేశ్వరరావు, చిన్నారి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న నానాజీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. వాసంశెట్టీ వివి రమణ, వాసంసెట్టీ సత్తిబాబు, కుడుపుడి లోకేష్, కొప్పిశెట్టి కనక దుర్గరావు, వల్లు సుబ్రమణ్యం, పేపకాయల సత్తిబాబు, పున్యమంతుల రామకృష్ణ, ఎస్ రాజు, చిన్నారి సూర్య నారాయణ, పుణ్యమంతుల అంజిబాబు, గండి రవి కుమార్ రాజు, పి నరసింహా, చీకాల సుబ్రమణ్యం తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరప మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట పవన్ కుమార్ ప్రత్యూష దేవి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం రానున్న సార్వత్రిక ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ స్థానం నుండి జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బత్తుల బలరామకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గంలోని మూడు మండలాల్లో జనంకోసం జనసేన మహాపాదయాత్రలో భాగంగా పురుషోత్తపట్నంలో జనసేన యువ నాయకులు తోట పవన్ కుమార్ శ్రీమతి తోట ప్రత్యూష దేవి వీరి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరిగింది. వినాయకుని సన్నిధిలో పూజలు అందుకొని డా!బి ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి బలరామకృష్ణని గెలిపించమని ప్రజలను కోరారు. ఈ నేపథ్యంలో ప్రత్యూష దేవి ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుని వీటిని పరిష్కరించే దిశగా ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు .రాష్ట్రంలో రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అందుకు కారణం వైసిపి ప్రభుత్వం అని పవన్ కుమార్ అన్నారు టిడిపి బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు ఈ మహా పాదయాత్రలో పాల్గొని సహకరించడం సంతోషంగా ఉందని ప్రజలు తమ పూర్తి మద్దతును జనసేనకు తెలుపుతున్నారని, మంచి మెజార్టీతో బలవరామకృష్ణ గెలుస్తారనే ఆశాభావాన్ని పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి కోటేశ్వరరావు, మండ రాంబాబు, బుజ్జి, సంగాన చిన్న పోసియ్య, పోశీరత్నం, వలవల రాజా, మద్దాల యేసు పాదం, ఎం సామ్యూల్, సీతానగరం మండల కన్వీనర్ కారిచర్ల విజయశంకర్, మట్టా వెంకటేశ్వరరావు కె.అరుణకుమారి, చిట్టూరి శారదా రంగారావు, కాంద్రు శ్రీను, కటికల నరేష్, మెల్లిమి పవన్, రాజు, పలువురు టిడిపి జనసేన బిజెపి సీనియర్ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

జోరుగా సాగు తున్న సిపిఐ ఎంఎల్ పార్టీ పలివెల ప్రచారం

సీతానగరం,విశ్వం వాయిస్ న్యూస్:
సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్థి పలివెల వీరబాబు ఇంటింటికి ప్రచారం గ్రామ వ్యాప్తంగా జోరుగా సాగింది. ప్రచారం అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబును గ్రామస్తులు సాలువాతో సన్మానం చేసి ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలివెల మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి గ్రామంలో ప్రజలు పలు సమస్యలతో బాధపడుతున్నారని నియోజవర్గం అభివృద్ధి లేదని అభివృద్ధి కావాలంటే సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున స్వతంత్ర అభివృద్ధిగా పోటీ చేయుచున్న నన్ను ఓటు వేసి గెలిపించినట్లయితే నియోజవర్గాన్ని ముందంజలో తీసుకెళ్తానని రానున్న రోజుల్లో నియోజవర్గంలో ఉన్న మూడు మండలాలను అభివృద్ధి చేస్తానని, యువతకు వ్యవసాయ కూలీలకు వ్యవసాయ రైతులకు పేద మధ్య తరగతి కుటుంబాలకు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఇచ్చేలా ఐదు సంవత్సరాలకు ఐదు లక్షలు వడ్డీ లేని రుణం ఇచ్చేలా చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి పేదరికం లేకుండా చేయడమే తన లక్ష్యమని పేదరికం నిర్మూలిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో సిపిఐ ఎం ఎల్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శృంగవరం గ్రామాభివృద్ధికి తప్పకుండా సహకరిస్తా

- ప్రత్తిపాడు వై.కా.పా. ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్
శృంగవరం గ్రామ ప్రజలు అందరి విజ్ఞప్తులు అన్నింటిని దృష్టిలో పెట్టుకుంటానని, వాటిని సావధానంగా పరిశీలించి, పరిష్కరిస్తానని, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషిని తప్పకుండా చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి వరపుల సుబ్బారావు హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం శృంగవరం గ్రామంలో సర్పంచ్ పులుగు ఏసుబాబు నేతృత్వంలో స్థానిక దళిత కాలనీలోని నిర్మాణ దశలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయ ప్రాంగణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు నిర్వహించారు. కాలనీ ముఖద్వారం నుంచి వరుపులకు మేళ, తాళాలు, గానా భజంత్రీలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా వరుపులకు మహిళలు హారతి కర్పూర మంగళ హారతులను ఇచ్చారు. ఆయన నుదిటిన విజయ తిలకం దిద్ది ఆయన పట్ల మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. పిన్నలు, పెద్దలు కలసి వరుపులను సాదరంగా వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. మేమంతా మీ వెంటే ఉంటాం... మీ మాటే వింటాం... జై వరుపుల... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ కాలనీ వాసులు ముక్త కంఠంతో నినదించారు. దళిత పురుషులు, స్త్రీలు, యువత పెద్ద ఎత్తున వరుపుల సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బడే అప్పయమ్మ, ఎమ్మిలి పాప, చింతల లక్ష్మి, శెట్టిబత్తుల దేవుడమ్మ, గొట్టేటి లక్ష్మి, ఎమ్మిలి పోతమ్మ, నడిపల్లి పాదాలమ్మ, కోలాబత్తుల చంటమ్మ, ఎమ్మిలి గన్నమ్మ, కోలాబత్తుల లక్ష్మి, బడే సత్యవతి, నడిపల్లి ముసలమ్మ తదిరులు సుమారు 70 కుటుంబాలు తెలుగు దేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోచేరారు. ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, వరుపుల సుబ్బారావు నాయకత్వానికి ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వీరందరికి వరుపుల కండువాలను కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సభాధ్యక్షునిగా సర్పంచ్ పులుగు యేసుబాబు ఆధ్యక్ష ఉపన్యాసమిస్తూ గ్రామంలోని అపరిష్కృత సమస్యలను పరిష్కారం నిమిత్తం వరుపుల ముందుంచారు. ఎస్సీ కాలనీకి ప్రధాన ఆరాధ్య దైవం శ్రీ సీతారాముల ఆలయాన్ని పూర్తిగా నిర్మించేందుకు అవసరమైన నిధులను, ఇదే కాలనీ స్మశాన వాటిక రోడ్డును పునర్నిర్మించడానికి, స్మశానం అభివృద్ధికి, కర్మకాండలను నిర్వహించుకునేందుకు విద్యుత్ బోరు బావి ఏర్పాటుకు ప్రభుత్వ నిధులను మంజూరు చేయించాలని వరుపులకు సర్పంచ్ ఏసుబాబు విజ్ఞప్తి చేశారు. అనంతరం సభికులను ఉద్దేశించి వరుపుల మాట్లాడారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గతంలో రెండు దఫాలుగా ఈ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా సేవలను అందించిన తాను ఇప్పుడు తాజాగా మూడో సారి కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన్ని, నన్ను, జగన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి విజయాన్ని చేకూర్చాలని వరుపుల సభికులను కోరారు. గ్రామ అభివృద్ధి కోరుతూ తన దృష్టికి సర్పంచ్ తీసుకు వచ్చిన ప్రతి ప్రజా సమస్యలను మన పార్టీ అధికారులకు వచ్చాక తప్పకుండా పరిశీలిస్తానని, ప్రజాభివృద్ధికి తన వంతు సహకారాన్ని సంపూర్ణంగా అందిస్తానని వరుపుల సుబ్బారావు సభలో హామీ ఇచ్చారు.

సంక్షేమ ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశం ఇవ్వండి

- పల్లపుచామవరంలో మండుటెండల్లో గడప గడపకూ...
- ఎన్నికల ప్రచారంలో వరుపుల వేడుకోలు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్
సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించండని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం పల్లపు చామవరం గ్రామస్తులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరన ఆదివారం మధ్యాహ్నం 11.30 గంటల నుంచి 1 వరకూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ స్థానిక నాయకులు గొరకపూడి రాజు, గొరకపూడి శ్రీనివాస్ నేతృత్వంలో వరుపులకు మంగళ వాయిద్యాల శబ్ద విన్యాసాలతో ఘనస్వాగతం పలికారు. వారి ఇంటి వద్ద వరుపులకు గజమాలను వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మండు టెండలోనే పార్టీ శ్రేణులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, కర పత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి, రాష్ట్రాధికారాన్ని అందించ వలసిందిగా వరుపుల కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ ఎంపీ అభ్యర్థి గాను, నేను మన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, సునీల్‌ను, నన్ను, ముఖ్యమంత్రిగా జగన్ని భారీ ఆధిక్యంతో విజయాన్ని చేకూర్చాలని వరుపుల ఆయా కుటుంబీకులను కోరారు. మన ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ ప్రభుత్వానికి మరొక్కసారి కూడా అవకాశం ఇచ్చి పట్టంగట్టండని విజ్ఞప్తి చేశారు. ప్రచారం చివరి వరకూ అడుగడుగునా వరుపులకు ఘన స్వాగతం పలికారు. మంగళహారతులు ఇచ్చారు. విజయ తిలకం దిద్దారు. ఎన్నికల ప్రచారంలో పెద్దఎత్తున బాణా సంచాను కాల్చారు. ప్రచారంలో పాల్గొన్న అందరికీ 1 గంట తర్వాత స్థానిక నాయకులు గొరకపూడి రాజు, గొరకపూడి శ్రీనివాస్, దాసరి రఘు వారి ఇంటి వద్ద మధ్యాహ్న విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండపం సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం, రౌతులపూడి ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, పల్లపుచామవరం మాజీ సర్పంచ్ మొగిలి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కామిరెడ్డి నాగేశ్వరరావు, బండారు ఏసుబాబు, ముఖ్ వీరబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ హాజరు అవుతారని ముందుగా అనుకున్నప్పటికీ ఆయనకు మిగతా గ్రామాల్లో కార్యక్రమాలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్న కారణంగా ఇక్కడకు హాజరు కాలేకపోయారు.

మర్రిచెట్టు లాంటి వైసీపీ నీడలో మనందరం సేదతీరుతున్నాం

- మండలంలో ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాము. - చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి.
- మనం అనుభవించే అధికారం పార్టీ మనకు ఇచ్చినదే అని అందరూ గుర్తించాలి.
- చెట్టుకొమ్మలు ఎవరు నరికిన నష్టం అందరం అనుభవించాల్సిందే.

విశ్వం వాయిస్ కనిగిరి/ పామూరు
మర్రి చెట్టు లాంటి నీడలో మనందరం సేద తీరుతున్నామని, మర్రి చెట్టు కొమ్మ ఏ ఒక్కరు నరికిన నష్టం అందరం అనుభవించాల్సి వస్తుందని, ముఖ్యంగా మనం అనుభవించే పదవులు పార్టీ మనకు ఇచ్చింది అన్న విషయం ఎవరు మరవకూడదని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ, మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగసాని మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గాన్ని, ప్రతి వ్యక్తిని కలుపుకొని పోకుండా, వాళ్లదేముంది వీళ్ళదేముంది అనే ధోరణిలో నాయకులు ప్రవర్తించడం సరికాదని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశామని, ఎంతో డబ్బు ఖర్చు చేశానని, మండలంలో ఏ ఒక్కరిని తక్కువ చేసి చూడలేదని ఆయన అన్నారు. కార్యకర్తకి నష్టం జరిగితే ఒప్పుకునే మనస్తత్వం నాకు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కలిసికట్టుగా దద్దాల నారాయణ యాదవ్‌ని గెలిపించి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన స్పష్టం చేశారు. పలువురు మండల స్థాయి నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే కొంత నష్టం జరిగిందని, ఇప్పటినుంచి అయినా పార్టీ బలోపేతానికి, అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి, ఎవరు స్థాయిలో వాళ్లు పని చేసి పార్టీకి మండలంలో పూర్వ వైభవాన్ని తీసుకొద్దామని వారందరూ ముక్తకంఠంతో అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్‌ను నియమించింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేది ఎవరు మరువద్దని, ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని, ముఖ్యంగా చింతలచెరువు అండగా ఉంటాడని మీరందరూ విశ్వసించాలని ఆయన సూచించారు. చిన్న కుటుంబం నుంచి వచ్చిన దద్దాల నారాయణ యాదవ్ ను మనందరం పెద్ద మనసు చేసుకొని, మన కుటుంబ సభ్యుడిగా అతనిని భావించి అతని గెలిపించి అసెంబ్లీకి పంపుదామని అన్నారు. మనందరం సమిష్టిగా కృషిచేసి దద్దాలను గెలిపిస్తామని నమ్మకంతోనే ముఖ్యమంత్రి ఆయనకు సీటు కేటాయించడం జరిగిందని ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. మనస్పర్ధలు విడనాడండి, పార్టీ విజయానికి కంకణ బద్ధులై జగనన్న సైనికులై నిలవండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారాలి జనసేన రావాలి

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం జనసేన పార్టీ ఆఫీసులో జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జనసేన టిడిపి సమన్వయ కమిటీ మెంబర్ మద్దాల యేసు పాదం మాట్లాడారు. కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసి ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఎక్కడ సంక్షేమం జరగలేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రైతు సంక్షేమ కోసం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి వదిలేసారు గానీ పనులు మాత్రం జరగలేదన్నారు. ఐదేళ్లుగా 25 కిలోమీటర్ల రాజమహేంద్రవరం సీతానగరం రహదారి పనులు జరుగుతున్నాయి గాని ఇప్పటికీ పూర్తి కాలేదు అన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ రహదారిని జాప్యం చేయడం వల్ల మరణించిన ఒక ప్రాణాన్నైనా తీసుకొని రాగలరా అని ప్రశ్నించారు. ఒక్క ఓటు వేయండి ముగ్గురు పనిచేస్తామని గత ఎన్నికల్లో చెప్పి గెలిచిన తర్వాత వారు మాత్రమే బాగుపడ్డారని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో నిరుద్యోగులను, ఉద్యోగులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం రెండు లక్షల 50 వేల కోట్ల సంక్షేమానికి ఖర్చు చేస్తే మిగిలిన సొమ్ము ఎవరి ఖాతాల్లోకి జమ అయిందో తెలపాలన్నారు. కాపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంతవరకు వారు మేలు పొందారో చెప్పాలని ప్రశ్నించారు. తాగునీరు అందిస్తామని చెప్పి గోదావరి ప్రక్కన ఉన్నవారికి మంచినీళ్లు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మికులు వీధిన పడ్డారని అన్నారు. ప్రజలంతా సుపరిపాలన, సంక్షేమ కోసం పాటుపడే జనసేనకు సహకరించాలని అన్నారు. రాష్ట్ర సంక్షేమం కోసమే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు పెట్టుకున్నారని అన్నారు రాష్ట్రంలో మొదటి సీటు మన నియోజకవర్గంలో జనసేన గెలవడం ద్వారా మన నియోజకవర్గానికి మంత్రి పదవి వస్తుందని, తెలుగుదేశం పార్టీ సహకరించడం ద్వారా మరో క్యాబినెట్ హోదా కూడా నియోజకవర్గంలోకి రాబోతుందని సంకేతాలు మనకు అందాయని జనసేన అభ్యర్థి అయిన భక్తుల బలరామకృష్ణని గెలిపించాలన్నారు. సీతానగరం మండల ఇన్చార్జ్ మట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు నియోజకవర్గంలో సీటు మారుతుందనే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఈ విధమైన రాజకీయం చేస్తే జనసేన సైనికులు తీవ్రంగా ప్రతిఘటిస్తారని అన్నారు. ఈ సమావేశంలో తోట నవీన్ కుమార్, వలవల నానాజీ, పోసిరత్నం, కాతా సత్యనారాయణ, కారిచర్ల విజయశంకర్, రాయపాటి పార్వతి ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముసాలమ్మ... సోమాలమ్మల విగ్రహ ప్రతిష్ఠ

కరప, విశ్వంవాయిస్ న్యూస్:
మండలంలోని వాకాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామదేవతలైన ముసాలమ్మతల్లి, సోమాలమ్మతల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మొసలపల్లి వాస్తవ్యుడు పుల్లేటికుర్తి సత్యనారాయణశాస్త్రి శైవాగమ పండితులతో ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తంగా అమ్మవార్ల విగ్రహాలన్ని ప్రతిష్టించారు. పరిసర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామసర్పంచ్ అడబాల సత్య, ప్రసాద్ మరో 9 మంది దంపతులు పీఠలపై కూర్చోగా మూడు రోజులు పాటు హోమం తదితర పూజలుచేసి, ముసాలమ్మ, సోమాలమ్మల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, ఎంపీటీసీ చక్కపల్లి ఫకీర్రావు, వైఎస్సార్సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు అడబాల బుచ్చిబాబు, మండలపార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, ప్రవాసాంధ్రుడు పులి రామలింగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొని అమ్మవార్లకు పూజలుచేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ అన్నదానం కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నల్లా పవన్‌ని మర్యాద పూర్వకంగా కలసిన ఆనందరావు

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్‌ను ఆయన నివాసంలో అమలాపురం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో అల్లాడ స్వామి నాయుడు, కర్రి దత్తుడు, బొర్రా ఈశ్వర రావు, మట్ట ప్రభాకర్, బొర్రా చిట్టిబాబు తదితరులు.

విద్యుత్తు మరమ్మతులు చేపట్టి గడ్డి వామును తగలెట్టారు...!

- బాదితునికి రూ. 56,000లు నష్టం - లబోదిబో మంటున్న బాదిత రైతు
- 08 ఎకరాల గడ్డివాము దగ్ధం - విద్యుత్తుశాఖ నిర్లక్ష్యమే కారణం
- కన్నెత్తి చూడని విద్యుత్తుశాఖ

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం విద్యుత్ శాఖ అనాలోచిత చర్య, నిర్లక్ష్యం కారణంగా ఎనిమిది ఎరాల్లోని గడ్డివాము దగ్ధమై ఓ పాడి రైతుకు సుమారు రూ. 56,000లకు పైగా ఆర్థికంగా నష్ఠం సంభవించింది. ఈ ఘటన కత్తిపూడిలోని కొండవారిపేట జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద ఆదివారం జరిగింది. కత్తిపూడి, కొండవారిపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్పిస్తున్న చెట్లను, కొమ్మలను తొలగించేందుకు కొంత సమయం విద్యుత్తు సరఫరాను నిలపివేసి తొలగింపు పనులను పూర్తిచేసి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. ఐతే జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రహారీ వద్ద విద్యుత్ స్థంభం వద్ద తీగలు స్థంబానికి ఆనుకుని ఉన్న విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు గుర్తించకుండా, అజాగ్రత్తగా వెళ్లిపోయి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించడంతో ఇక్కడ విద్యుత్తు ఘాతం జరిగి పెద్ద పెద్ద శబ్దాలతో పెద్ద మంటలు రేగాయి. అప్పటికే నాలుగు సార్లు కరెంటు ట్రిప్ ఐనప్పటికీ ఇలా ఎందుకు జరుగుతోందని పట్టించు కోలేదు. ఇలా సుమారు 10సార్లు విద్యుత్తు సరఫరాను పునరుద్ధ రించారు. దీంతో మంటలు పెద్దవై పక్కనే ఉన్న దూది సామ్యేలుకు చెందిన 8 ఎకరాల గడ్డివాముకు నిప్పు అంటుకుంది. దీంతో వెంటనే స్థానికులు స్పందించి పక్కనే ఉన్న ఆవులు, గేదెలను విప్పి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ విషయాన్ని తెలిపేందుకు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా ఏఒక్కరు స్పందించ లేదు. దీంతో గడ్డివాము మొత్తం దగ్ధం అయ్యింది. ఇంటి నుంచి నీళ్లను తెచ్చి మంటలను ఆర్పేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వెంటనే వారు ప్రత్తిపాడు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో 101 గంటల కారు వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇంత జరిగినా విద్యుత్ శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు.

జె.సి చర్చికి జనరేటర్ టివి అందించిన పెనుముచ్చి సురేష్ కుటుంబం

రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక:
రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు జెసి చర్చికి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ పెనుముచ్చి సురేష్ జనరేటర్ అలాగే టివి అందజేశారు. జనరేటర్ లేక కరెంటు పోయేటప్పుడు చాల ఇబ్బందిగా వుండేదని, అలానే టివి కూడా అవసరం ఉందని గుర్తించి, ఎప్పటినుండో ఇవ్వాలని అనుకునే వాడినని ఆయన తెలిపారు. అయితే ఇన్నాళ్లకు లక్ష రూపాయలతో కొత్తగా 7.5 కె.వి జనరేటర్ అలాగే 65 అంగుళాల టివి తమ కుటుంబ సభ్యుల తరపున దేవుని మందిరం కోసం కొనుగోలు చేసి ఇచ్చామని తెలిపారు. తనకు ఆదేవుడు ఈ చక్కటి అవ

ఓట్ ఫ్రం హెూం. (ఇంటి వద్దే ఓటింగ్)

85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు దివ్యాంగులు నడవలేని వారు ఓటు హక్కును వినియోగించుకునేలా నూతన వరవడికి నాంది పలికిన ఎన్నికల సంఘం ఓట్ ఫ్రమ్ హెూం

జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ఓ ప్రకటన

అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్

85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం ఇంటి వద్ద నుంచే ఓటు వేసేలా ఎన్నికల సంఘం ఓట్ ఫ్ర%శీ% హెూమ్ నూతన ఓరవడికి నాంది పలికిందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే దిశగా ఈ యొక్క నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. మొబైల్ వాహనం సాయంతో ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగంచుకోనే అవకాశం 85 ఏళ్ల పైబడిన వృద్ధు లకు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు లభించిందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఇప్పటి వరకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి క్యూ లైన్ లో నిలబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఓటు వేయాల్సి ఉండేదన్నారు. వీరి సౌలభ్యం కోసం ఇంటి వద్ద నుండే ఓటు వేసేలా భారత ఎన్నికల సంఘం చర్యలు తీసు కుందని. వీరి వద్దకే మొబైల్ వాహ నాన్ని పంపి ఓటు వేసి కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు వృద్ధులు, దివ్యాం గులకు ఇబ్బంది లేకుండా చూడట%శీ%తో పాటుగా ఎన్నికల సంఘం ఓటింగ్ శాతా న్ని పెంపొం దించే దిశగా ముందడుగు వేసిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆరంభమైందన్నారు. ప్రజాస్వా మ్య వ్యవస్థలో ప్రతి ఓటు హక్కు వినియోగించకునేలా చూడ ట%శీ% ఎన్నికల కమిషన్ ప్రధాన లక్ష్యమన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పిం చేందుకు ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణను పలుమార్లు పొడిగిస్తూ వచ్చిం దన్నారు. ఓటు హక్కు ప్రాధా న్యతను వివరిస్తూ క్రమబద్ధమైన ఓటర్ విద్య ఎన్నికల్లో భాగస్వా మ్యం పేరిట స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తోం దన్నారు. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగు లు ఓటు హక్కును విని యోగించు కొనేలా అవకాశాన్ని కల్పిస్తూ పోలింగ్ శాతం పె%శీ%పే లక్ష్యంతో ఈ ఎన్నికల నుంచి హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల సంఘం అమలు చేస్తోందన్నారు. సాధారణంగా ఎన్నికల

సమయంలో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కుటుంబ సభ్యులు మోసుకుంటూ పోలింగ్ కేంద్రాలకు తీసుకువస్తూ ఉంటార న్నారు. పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ సదుపాయం ఉన్నప్పటికీ ఇంటి నుండి కేంద్రానికి తీసుకొచ్చేట ప్పుడు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే ఇబ్బందులు వర్ణనా తీతమన్నారు. వీరిని తీసుకురాలేని పరిస్థితిలో చాలామంది ఓటు హక్కును వినియోగించుకోలేకపోతు న్నారని అటువంటి వారి కోసం ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. పోలింగ్ శాతం పె%శీ%చే లక్ష్య%శీ%తో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు దివ్యాంగులు కొరకు ఎన్నికల కమిషన్ ఈ నూతన విధా నాన్ని అమలులోనికి తెచ్చిందని దీంతో వారి వెతలు తీరనున్నా యని. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉండి సదరన్ ధ్రువపత్రం కలిగి నడవలేని స్థితిలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అవ కాశాలు మెరుగు పడ్డాయన్నారు. నూతన మొబైల్ ఓటింగ్ వాహనం వారి ఇంటి వరకు వెళు న్దని ఫోస్టల్ బ్యాలేట్ తరహాలోనే హెూ%శీ% ఓటిం గ్కు ముందుగా దరఖాస్తు చేసు కోవాలని. తొలుతగా వీరిని బూత్ లెవెల్ అధికారులు గుర్తిస్తారన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నడవలేని స్థితిలో కేంద్రానికి రాలేని ఓటర్లను గుర్తించి పార%శీ%-12 డి ద్వారా ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తు చేయాలని వాటిని పరిశీలించిన అనంతరం హెూమ్ ఓటింగ్ అర్హులైన వారి జాబితా రూపొందించి ఏ రోజు ఓటింగ్ వేయడానికి రావాలో వారికి అధికారులు ముందస్తుగా సమా చారం ఇస్తారని, ఆ రోజున బ్యాలెట్ పేపర్ పై రహస్య ఓటింగ్కు ఏర్పా ట్లు చేస్తారని ఓటు వేసిన పిదప సీలు వేసిన బ్యాలెట్ పత్రాలను మండల తాసిల్దార్ కార్యా లయం ద్వారా రిటర్నింగ్ అధికారి కార్యా లయానికి తరలిస్తారన్నారు. ఈ ప్రక్రియ అంతటిని వీడియో ద్వారా చిత్రీకరిస్తారన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు హెూం ఓటింగ్ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ధరఖా స్తులు స్వీకరిస్తారన్నారు. జిల్లాలోఈ ప్రక్రియ విజయవంతానికి అధికార యంత్రాంగ%శీ% నిర్దిష్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు ఎన్నికల కమిషన్ నూతనంగా తీసుకున్న హెూం ఓటింగ్ నిర్ణయంతో ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంద న్నారు. ప్రధానంగా వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయాలని ఉన్న వారిని తీసుకొని వెళ్లి తీసుకురా వటం వంటివి కటుంబీకులు భారంగా బావిస్తుం టారని అంతేకాకుండా వృద్దులు ఇబ్బందులు పడి ఓటు వేయాలా అనే భావనలోనూ కుటుంబీకులు ఉంటారని, ఈ నిర్ణయంతో పోలింగ్ శాతం తప్పనిసరిగా పెరుగుతుం దని ఆయన ప్రకటనలో తెలిపారు.

వైసిపి ప్రభుత్వంపై కొండబాబు విమర్శలు

విశ్వం వాయిస్ న్యూస్ వైసిపి రాక్షస పాలన నుంచి కాకినాడ నగరాన్ని కాపాడుకోవలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం కాకినాడ 9వ డివిజన్లో దుర్గమ్మ గుడిలో మాజీ ఎమ్మెల్యే కొండబాబు,బిజెపి నాయకులు పైడా భవాన ప్రసాద్,జనసేన నాయకులు సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం డివిజన్లో పర్యటించి తెలుగుదేశం కూటమి అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కర పత్రాలను పంపిణీ చేసారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంగా విధ్వంసకర అరాచక అవినీతి దోపిడీ పాలన కొనసాగుతుందని,వైసిపి ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలను,ఇంటి పన్నులను,బస్ చార్జీలను విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి,చెత్త పన్ను లను వేసి ప్రజల కష్టార్జితాన్ని జలగల్లా పట్టుకొని పీడించి దోచుకున్నారని,ప్రశాంత వాతావరణము గల కాకినాడ నగరాన్ని డ్రగ్స్ గంజాయి నగరంగా మార్చడంతో యువత భవిష్యత్తును చిదిమేస్తున్నారని,వైసిపి అరాచక పాలన నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని కాకినాడ నగరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం నేడు రాష్ట్ర ప్రజలపై కాకినాడ ప్రజలపై ఉన్నదని,వైసిపి ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలు తీవ్ర కష్టాలు పడ్డారని,గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కాకినాడ నగరాన్ని స్మార్ట్ సిటీగా ఎంపిక చేసి అభివృద్ధి పరచడం జరిగితే,వైసిపి పార్టీ నాయకుల స్వార్థ

ప్రయోజనాలు కోసం, అక్రమ వ్యాపారాలు కోసం కాకినాడ నగర అభివృద్ధి తుంగలో తొక్కి దోచుకున్నారని,రాబోయే ఎన్నికల్లో కాకినాడ నగర ప్రజల ఆశీస్సులతో, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకుల సహకారంతో భారీ మెజార్టీతో గెలిచి కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి పరచడం జరుగుతుందని,త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మనం ప్రశాంతంగా జీవించగలమని,మనకు సుపరిపాలన లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారని, రానున్న ఎన్నికలలో 175 నియోజకవర్గాల్లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడం జరుగుతుందని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు పైడా భవన్ ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో అవినీతి పెచ్చిమీరిందని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిపై దాడులు చేసి బయ భ్రాంతులకు గురి చేశారని,దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారం చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పైడా వెంకటనారాయణ,పైడా భవన్ ప్రసాద్,మల్లిపూడు వీరు,డివిజన్ తెదేపా అధ్యక్షులు వాసంశెట్టి చిట్టప్ప,లూటుకుర్తి మోహన్,జనసేన నాయకులు తంగెళ్ల వి.వి సత్యనారాయణ,గీసాల పని,చోడిశెట్టి రమేష్, తుమ్మలపల్లి నాని,తంగెళ్ల రాముడు,పక్కి మణిబాల, కొక్కలగడ్డ గంగరాజు, గౌతు చిన్ని,వెంకన్న బాబు, పెంకె అప్పారావు,కట్టా సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

బేరింగ్ మరమ్మత్తులు వల్ల వైబ్రేషన్స్ గుర్తించడం జరిగింది

సాంకేతిక నిపుణుల అభిప్రాయం మేరకు బేరింగ్ లను మార్చడం జరుగుతుంది

క్షేత్ర స్థాయిలో ఉన్నత స్థాయి అధికారులతో గామాన్ వంతెన పరిశీలన

సబ్ కలెక్టర్ కార్యాలయంలో ట్రాఫిక్ మళ్లింపు పై అధికారులకి దిశా నిర్దేశనం

హాజరైనా ఆర్ అండ్ బి, పోలీస్, రెవెన్యూ అధికారులు

ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న

కొవ్వూరు,విశ్వం వాయిస్ దినపత్రిక:

గమన్ బ్రిడ్జి పై మరమ్మత్తులకు గురైన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని రాష్ట్ర రవాణా, రోడ్లు భవనాలు ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత ,ఎస్పి పి. జగదీష్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మరియు రాష్ట్రా రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, ఈ ఈ - ఏ. శ్రీకాంత్, ఆర్ అండ్ బీ ఈ ఈ ఎస్బివి రెడ్డి, డి ఈ బివివి మధుసూధన్ రావు, డిఎస్పీ కే సి హెచ్ రామా రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ , గామన్ బ్రిడ్జి కి చెందిన సాధారణ తనిఖీల్లో భాగంగా నిర్వహణ సంస్థ 56 - 57 మధ్య స్పాన్ వద్ద సాంకేతిక పరమైన లోపం గుర్తించడం జరిగిందన్నారు. వాహనాలు వెళుతున్న క్రమంలో వైబ్రేషన్స్ అధిక స్థాయి లో ఉన్నట్లు తెలిపారు. ఆ నేపథ్యంలో తక్షణ మరమ్మత్తులకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియ చేశారు. కేవలం బెరింగ్ లు మాత్రమే దెబ్బ తినడం జరిగిందనీ, వంతెన భద్రత కు ఎటువంటి ఇబ్బందీ లేదనీ స్పష్టం చేశారు. బేరింగ్ అందుబాటులో ఉంటే నాలుగైదు రోజుల్లో పనులు చేపట్టడం

జరుగుతుందనీ అన్నారు. ఒక వేళ అందుబాటులో లేని ఎడల ఈ వంతెన కు అనుగుణంగా బే రింగ్ తయారు చెయ్యాల్సి ఉంటుందనీ, అవి కలకత్తా లో వాటి తయారు చేసే కంపెనీలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించడం, ఆమేరకు ఇంజనీరింగ్ అధికారుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్య ఉత్పనం కాకుండా ఒక వైపు నుంచే రాను పోను వాహనాలను అనుమతించ నున్నట్లు తెలియ చేశారు. సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేసి యధావిధిగా ట్రాఫిక్ రెండూ వైపులా అనుమతించనున్నట్లు మాధవీ లత పేర్కొన్నారు. వాహనదారులు అధికారులకి, పోలీసులకు సహకారం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ పర్యటన లో జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పి పి. జగదీష్ , ఆర్డీసి ఎండి ఎల్. శ్రీనివాస రెడ్డి తదితరులు గామాన్ బ్రిడ్జి పై చెయ్యవలసిన పనులు ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. తదుపరి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు పై పోలీసు, రహదారుల, టోల్ గేట్ అధికారులతో సమీక్షించారు.

సినీ వాయిస్ CINEMA

ప్రగ్యా జైస్వాల్

గ్లామరస్ ఫోజులు

చూస్తే మతిపోవాల్సిందే!

'కంచె' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది ప్రగ్యా జైస్వాల్. తొలి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస సినిమా అవకాశాలను దక్కించుకుంది. బాలయ్యతో కలిసి ఆమె నటించిన 'అఖండ' సినిమా అప్పట్లో సంచలన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత కొన్ని సినిమా అవకాశాలు వచ్చినా, నెమ్మదిగా ఆఫర్లు తగ్గాయి. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలతో అలరిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు అభిమానులను మెస్మరైజ్ చేస్తోంది.

క్రీడా వాయిస్

బెంగళూరు బోణీ..!

పంజాబ్ పై 4 వికెట్ల తేడాతో గెలుపు

అర్ధ శతకంతో చెలరేగిన విరాట్ కోహ్లీ

బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(77), దినేశ్ కార్తీక్ (28బి) రాణించడంతో ఆర్సీబీ గెలిచింది.177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరుకు కోహ్లీ మొదటి ఓవర్లో 4 బౌండరీలు సాధించి అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కానీ మూడో ఓవర్లో కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిసి కేవలం 3 పరుగులు మాత్రమే చేసి రబాడ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన గ్రీన్ 3 పరుగులు మాత్రమే చేసి రబాడ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.ఒక పక్క విరాట్ కోహ్లీ తనదైన శైలిలో రెచ్చిపోతుండగా అతనికి సపోర్ట్ కరువైంది. మూడో వికెట్‌కు పటీదార్‌తో కలిసి 43 పరుగులు జోడించారు. 18 పరుగులు చేసిన పటీదార్ బ్రర్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. 3 పరుగులు మాత్రమే చేసిన మ్యాక్స్‌వెల్ బ్రర్ అవుట్ అయ్యాడు. 77 పరుగులు చేసిన కోహ్లీ హర్షల్ పటేల్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో 25 బంతుల్లో 47 పరుగులు కావాల్సి ఉండగా అనూజ్ రావత్ అవుట్ అయ్యాడు. దీంతో ఆర్సీబీ కష్టాల్లో పడింది. 18 బంతుల్లో 37 పరుగులు కావాల్సిన సమయంలో లోమ్రోర్ ఫోర్, సిక్స్ బాదడంతో 13 పరుగులు వచ్చాయి. 12 బంతుల్లో 23 కావాల్సి ఉండగా 19వ ఓవర్లో 13 పరుగులు సాధించారు. చివరి ఓవర్లో 10 పరుగులు కావాల్సి ఉండగా తొలి బంతికి కార్తీక్ 6, రెండో బంతికి ఫోర్ కొట్టి ఆర్సీబీకి తొలి గెలుపును అందించాడు.

అంతకుముందు పంజాబ్ కింగ్స్ ఆర్సీబీ ముందు 177 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కు బెంగళూరు బౌలర్ సిరాజ్ షాకిచ్చాడు. మూడవ ఓవర్ తొలి రెండు బంతులకు రెండు ఫోర్లు కొట్టిన బెయిర్ స్టోను అవుట్ చేశాడు. 17 పరుగుల వద్ద పంజాబ్ తొలి వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ ధావన్ వన్ డౌన్ బ్యాటర్ ప్రబ్‌సిమ్రాన్ సింగ్ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఊపుమీదున్న సింగ్(25, 17 బంతుల్లో) భారీ షాట్ కొట్టబోయి అవుట్ అయ్యాడు.17 పరుగులు చేసిన లివింగ్‌స్టోన్‌ను జోసెఫ్ అవుట్ చేయగా, 45 పరుగులు చేసిన ధావన్‌ను మ్యాక్సీ అవుట్ చేశాడు. దీంతో 98 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి పంజాబ్ కష్టాల్లో పడింది. ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్, జితేశ్ శర్మ 5వ వికెట్‌కు 52 పరుగులు జోడించారు. జట్టు స్కోర్ 150 పరుగుల వద్ద 23 పరుగులు చేసిన కరన్, యశ్ దయాల్ బౌలింగ్‌లో అనూజ్ రావత్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఓవర్లో సిరాజ్ బౌలింగ్‌లో జితేశ్ శర్మ అవుట్ అయ్యాడు. చివరి ఓవర్లో శశాంక్ సింగ్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టడంతో పంజాబ్ 176 పరుగులు చేసింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com